


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం
ద్వి భాషా దినపత్రిక
ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 183 | మంగళవారం 17 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 183 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 17 TUESDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00

## యువగళంలో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా: 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణలో మంత్రి లోకేశ




అమరావతి: అమరావతిలో అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహం ఏర్పాటు చేస్తానని యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నానని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. ప్రజారాజధాని అమరావతిలో తన హామీకి ప్రతిరూపంగా నిలిచిన 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' ఆవిష్కరణ తనకెంతో ఆనందాన్నిచ్చిందని ఆయన పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతిని పురస్కరించుకుని, ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం ఆయన సాగించిన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్షకు ప్రతీకగా 58 అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహాన్ని అమరావతిలోని శాఖమూరులో ఏర్పాటు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా జరిగిన ఈ విగ్రహావిష్కరణ మహోత్సవంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో పాటు మంత్రి లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమరజీవి త్యాగశిల్పం వద్ద ఆయన పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో మంత్రి లోకేశ్ మాట్లాడుతూ, "ఒక మనిషి త్యాగం ఒక జాతికి గౌరవంగా నిలిచింది. ఒక దీక్ష ఒక రాష్ట్రాన్ని ఇచ్చింది. పొట్టి శ్రీరాములు గారు మరణం లేని మహనీయుడు, త్యాగానికి మానవరూపం. ఆయన 125వ జయంతి రోజున 58 అడుగుల విగ్రహం రూపంలో మనకోసం మళ్లీ జన్మించారు. ఈ విగ్రహానికి ఏం పేరు పెట్టాలని దూండి రాకేష్ అడిగినప్పుడు, ఆయన త్యాగం గుర్తుకురావాలనే ఉద్దేశంతో 'స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్' అని సూచించాను. ఈ విగ్రహం తెలుగుజాతి గొప్పతనాన్ని అమరావతి నుంచి అంతర్జాతీయ స్థాయికి తీసుకువెళుతుంది" అని వివరించారు.

**యువగళం హామీని నిలబెట్టుకున్నా**

తాను తెలుగువాడినని, ఆంధ్రప్రదేశ్ పౌరుడినని గర్వంగా చెప్పుకుంటున్నానని, ఆ గౌరవాన్ని మనందరికీ ఇచ్చింది పొట్టి శ్రీరాములు అని లోకేశ్ అన్నారు. "యువగళం పాదయాత్రలో ఆర్యవైశ్య సోదరులను అనేకసార్లు కలిసి వారి సమస్యలు చర్చించాను. వారికిచ్చిన మాట ప్రకారం అధికారంలోకి రాగానే అమరావతిలో అమరజీవి విగ్రహం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన హామీని ఇంత తక్కువ సమయంలో నిలబెట్టుకోవడం చాలా ఆనందంగా ఉంది. ఈ విగ్రహంలోని 58 అడుగులు, ఆయన చేసిన 58 రోజుల దీక్షకు సంకేతం. మనం ఒక్కరోజు ఉపవాసం ఉండటానికే ఇబ్బంది పడతాం. అలాంటిది ఒక రాష్ట్రం కోసం ఆయన 58 రోజులు దీక్ష చేసి ప్రాణత్యాగం చేశారు. ఈ చరిత్రను భావితరాలకు అందించడం మనందరి బాధ్యత" అని లోకేశ్ ఉద్ఘాటించారు. కేవలం 194 రోజుల్లోనే విగ్రహ ఏర్పాటు పూర్తి చేసిన కూటమి ప్రభుత్వాన్ని, ట్రస్ట్ సభ్యులను, అధికారులను ఆయన అభినందించారు.

**నిత్య పోరాటయోధుడు పొట్టి శ్రీరాములు**

పొట్టి శ్రీరాములు జీవితాన్ని స్మరించుకుంటూ, ఆయన నిత్య పోరాటయోధుడని లోకేశ్ కొనియాడారు. "ఆయన స్వార్థం లేని ఉద్యమాలు చేశారు. గాంధీజీతో కలిసి సబర్మతి ఆశ్రమంలో పనిచేశారు. స్వాతంత్ర్య పోరాటంలో జైలుకు వెళ్లారు. నెల్లూరులో దళితుల ఆలయ ప్రవేశం కోసం, అంటరానితనంపై పోరాడారు. ప్రత్యేక రాష్ట్రం కోసం పోరాడకపోవడం మహాపాపం అని ప్రకటించి, 'వస్తే రాష్ట్రం, పోతే ప్రాణం' అని నిశ్చయించుకున్నారు. దీక్షకు ఎవరూ స్థలం ఇవ్వకపోతే రోడ్డు మీదే చేస్తానన్న ఆయన స్ఫూర్తి నా యువగళం పాదయాత్రకు ప్రేరణగా నిలిచింది" అని లోకేశ్ గుర్తుచేసుకున్నారు. 1952 అక్టోబర్ 19న మద్రాసులో బులుసు సాంబమూర్తి ఇంట్లో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించినప్పుడు 53.9 కిలోల బరువున్న పొట్టి శ్రీరాములు, 58వ రోజుకు 38.1 కిలోలకు పడిపోయారని, అయినా వెనకడుగు వేయకుండా ప్రాణత్యాగంతో ఆంధ్ర రాష్ట్రాన్ని సాధించారని లోకేశ్ వివరించారు. ఆయన ప్రాణత్యాగం కోట్ల మందిని కదిలించి, ఢిల్లీని దిగివచ్చేలా చేసిందని, ఫలితంగా 1953 అక్టోబర్ 1న కర్నూలు రాజధానిగా ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని తెలిపారు.

**భారతదేశ చిత్రపటాన్ని మార్చిన మహనీయుడు**

ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ వ్యాసాన్ని ఉటంకిస్తూ, "పొట్టి శ్రీరాములు గారి దీక్ష తర్వాతే భారతదేశ చిత్రపటంపై భాషా ప్రయుక్త రాష్ట్రాల రేఖలు ఏర్పడ్డాయని గుహ అన్నారు. అందుకే ఆయనను 'భారతదేశ మెర్కాటర్'గా అభివర్ణించారు. 16వ శతాబ్దంలో ప్రపంచ పటాన్ని రూపొందించిన భౌగోళిక శాస్త్రవేత్త మెర్కాటర్. అంతటి గొప్ప వ్యక్తి చరిత్రను దేశం గుర్తుంచుకునేలా ఈ విగ్రహం దోహదపడుతుంది" అని లోకేష్ అన్నారు. ఈ సందర్భంగా దివంగత



ముఖ్యమంత్రి రోశయ్యను స్మరించుకున్న లోకేశ్, ఆయన రాజకీయాలకు అతీతంగా పనిచేసిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఆర్యవైశ్య కార్పొరేషన్ ఛైర్మన్ దూండి రాకేష్ కోరిక మేరకు పొట్టి శ్రీరాములు పేరు మీద స్మారక నాణెం విడుదల కోసం కేంద్ర ప్రభుత్వంతో చర్చిస్తున్నామని లోకేష్ వెల్లడించారు. రాబోయే 12 నెలల్లో స్మృతివనం, ఫొటో గ్యాలరీ, మ్యూజియం, ఆడిటోరియం, స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మాణాలను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు ఎస్. సవిత, టీజీ భరత్, పి. నారాయణ, కందుల దుర్గేశ్, నాదెండ్ల మనోహర్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, ఎమ్మెల్యేలు, అధికారులు, పొట్టి శ్రీరాములు కుటుంబ సభ్యులు, ఆర్యవైశ్య ప్రముఖులు పాల్గొన్నారు.

## సీఎస్ తర్వాత డీజీపీ.. బెంగాల్ పాలనాయంత్రాంగంపై ఈసీ పూర్తి పట్టు

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్‌లో స్వేచ్ఛాయుత, శాంతియుత ఎన్నికల నిర్వహణే లక్ష్యంగా కేంద్ర ఎన్నికల సంఘం కీలక చర్యలు చేపట్టింది. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హోం సెక్రటరీలను బదిలీ చేసిన మరుసటి రోజే, పోలీసు శాఖలోనూ భారీ మార్పులు చేసింది. రాష్ట్ర యాక్టింగ్ డీజీపీ పీయూష్ పాండే, కోల్‌కతా పోలీస్ కమిషనర్ సుప్రతిమ్ సర్కార్‌లను తక్షణమే ఆ పదవుల నుంచి తొలగిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన డీజీపీగా 1992 బ్యాచ్ ఐపీఎస్ అధికారి సిద్ధ్ నాథ్ గుప్తాను, కోల్‌కతా నూతన పోలీస్ కమిషనర్‌గా 1996 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అజయ్ కుమార్ నంద్‌ను ఈసీ నియమించింది. వీరితో పాటు లా అండ్ ఆర్డర్ డీజీగా ఉన్న వినీత్ కుమార్ గోయల్‌ను కూడా తొలగించి, ఆయన స్థానంలో 1995 బ్యాచ్ అధికారి అజయ్ ముకుద్ రానడేను అదనపు డీజీగా (లా అండ్ ఆర్డర్) నియమించారు. మరోవైపు, 1991 బ్యాచ్ ఐపీఎస్ అధికారి నటరాజన్ రమేశ్ బాబును డైరెక్టర్ జనరల్ ఆఫ్ కరెక్షనల్ సర్వీసెస్‌గా పోస్టింగ్ ఇచ్చారు. బెంగాల్‌లో ఎన్నికలను హింసారహితంగా నిర్వహిస్తామని చీఫ్



ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ ఆదివారం ప్రకటించిన విషయం తెలిసిందే. కేవలం జనవరి 30న నియమితులైన పాండే, సర్కార్‌లను రెండు నెలలు కూడా గడవకముందే మార్చడం గమనార్హం. ఆదివారం రాత్రి చీఫ్ సెక్రటరీ నందినీ చక్రవర్తి, హోం సెక్రటరీ జగదీశ్ ప్రసాద్ మీనాలను కూడా ఈసీ బదిలీ చేసి, వారి స్థానంలో దుష్యంత్ నరియాల, సంఘమిత్ర ఘోష్‌లను నియమించింది. కాగా, పశ్చిమ బెంగాల్‌లో ఏప్రిల్ 23, 29 తేదీల్లో రెండు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. మే 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టనున్నారు.

## మరుసటి రోజే గ్యారెంటీ డెలివరీ.. తపాలా శాఖ నుంచి సరికొత్త సర్వీస్

అమరావతి: పార్శిళ్లు, ఇతర వస్తువుల డెలివరీలో వేగాన్ని పెంచేందుకు భారత తపాలా శాఖ (ఇండియా పోస్ట్) కీలక ముందడుగు వేసింది. '24 స్పీడ్ పోస్ట్' పేరుతో సరికొత్త ఎక్స్‌ప్రెస్ సర్వీసును మంగళవారం (మార్చి 17) ప్రారంభించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం సోమవారం ప్రకటించింది. దీని ద్వారా అత్యవసరమైన పార్శిళ్లను కేవలం 24 గంటల్లోనే గ్యారెంటీగా డెలివరీ అందించనుంది .కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని మంగళవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఢిల్లీలోని ఆకాశవాణి భవన్‌లో ఈ సేవలను లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమంలో తపాలా శాఖకు చెందిన సీనియర్ అధికారులు పాల్గొంటారు. తొలి దశలో ఈ '24 స్పీడ్ పోస్ట్' సేవలు దేశంలోని ఆరు ప్రధాన మెట్రో నగరాలైన ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా,



బెంగళూరు, హైదరాబాద్‌లలో అందుబాటులోకి రానున్నాయి. ఈ సేవలతో పాటు, మరుసటి రోజు డెలివరీ అందించే '24 స్పీడ్ పోస్ట్', రెండు రోజుల్లో డెలివరీ అందించే '48 స్పీడ్ పోస్ట్' సేవలను కూడా ప్రవేశపెడుతున్నారు. వీటికి ప్రత్యేక ప్రాసెసింగ్ విండోలు, విమానాల్లో ప్రాధాన్యత కల్పించనున్నారు. ఈ కొత్త సేవల్లో ఓటీపీ ఆధారిత సురక్షిత డెలివరీ, ఎస్ఎంఎస్ అలర్ట్‌లతో కూడిన ఎండ్-టు-ఎండ్ ట్రాకింగ్ సదుపాయం కూడా కల్పిస్తున్నారు. వ్యాపార వినియోగదారుల కోసం 'బై నౌ పే లేటర్' సదుపాయం, బల్క్ బుకింగ్స్‌పై ఉచిత పికప్, ఏపీఐ ఇంటిగ్రేషన్ వంటివి కూడా అందిస్తున్నట్లు కమ్యూనికేషన్ల మంత్రిత్వ శాఖ తెలిపింది. ఒకవేళ డెలివరీలో ఆలస్యం జరిగితే 'మనీ బ్యాక్ గ్యారెంటీ' కూడా ఇస్తామని, ఇది ఇండియా పోస్ట్ ప్రీమియం సేవలను మరింత బలోపేతం చేస్తుందని వివరిం చింది. దేశవ్యాప్తంగా పార్శిల్, ఈ-కామర్స్ రంగం లో సేవలను విస్తరించి, ఓ ప్రధాన లాజిస్టిక్స్ సంస్థగా మారేందుకు తపాలా శాఖ అనేక చర్యలు చేపడుతోందని ఈ నెల మొదట్లో మంత్రి పెమ్మసాని లోక్‌సభలో వెల్లడించిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే ఇప్పుడు ఈ నూతన సేవలను అందుబాటులోకి తెస్తున్నారు.

## దేశంలో వంటగ్యాస్, పెట్రోల్, డీజిల్ కొరత లేదు: కేంద్ర ప్రభుత్వం ప్రకటన



న్యూఢిల్లీ : వంటగ్యాస్ కొరత ప్రచారంపై కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. గృహ వినియోగదారులకు 100 శాతం ఎల్పీజీ గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని వెల్లడించింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఎల్పీజీ స్టాక్ గృహావసరాలకు సరిపోయేంత ఉందని తెలిపింది. పెట్రోల్, డీజిల్ కూడా తగినంత అందుబాటులో ఉందని కేంద్రం తెలిపింది. అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) పూర్తి సామర్థ్యంతో పనిచేస్తున్నట్లు వెల్లడించింది. పెట్రోల్, డీజిల్ కొరత లేదని స్పష్టం చేసింది. పర్షియన్ గల్ఫ్ నుంచి బయలుదేరిన శివాలిక్ ఎల్పీజీ క్యారియర్ హర్మూజ్ జలసంధిని దాటి భారతదేశం సమీపానికి చేరుకుందని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. నేడు సాయంత్రం 5 గంటలకు ఈ క్యారియర్ భారత్ చేరుకునే అవకాశం ఉందని తెలిపింది. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని భారత నౌకలు సురక్షితంగా ఉన్నాయని తెలిపింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని ప్రభుత్వం తెలిపింది. ప్రతి నౌకలోని సిబ్బందితో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతున్నామని వెల్లడించింది. పర్షియన్ గల్ఫ్ ప్రాంతంలో 611 మందితో కూడిన 22 భారతీయ జెండా కలిగిన నౌకలు ఉన్నాయని కేంద్ర ప్రభుత్వం తెలిపింది.

## జగన్ ప్రభుత్వం సీమ ప్రజలకు తీరని ద్రోహం చేసింది: కాల్వ శ్రీనివాసులు



అమరావతి: రాయదుర్గం నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నమైన తాగునీటి కష్టాలకు చెక్ పెట్టేలా, 'జల్ జీవన్ మిషన్' కింద భారీ తాగునీటి పథకాన్ని అమలు చేయాలని రాష్ట్ర కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. డి.హీరేహాళ్‌లో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడుతూ.. 2019లోనే తాము ఈ ప్రాజెక్టుకు అంకురార్పణ చేశామని, కానీ ఆ తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం రాజకీయ కక్షతో దీనిని పక్కన పెట్టి సీమ ప్రజలకు తీరని ద్రోహం చేసిందని మండిపడ్డారు. వెనకబడిన రాయలసీమకు దక్కాల్సిన అభివృద్ధిని అడ్డుకున్న జగన్‌రెడ్డిని ఈ ప్రాంతం నుంచి వెలివేయాలని, ఆయన మళ్ళీ అధికారం దరిదాపుల్లోకి రాకుండా చూడాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ ప్రాజెక్టు మంజూరైనందుకు కృతజ్ఞతగా మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్, నారా లోకేశ్ చిత్రపటాలకు పాలతో అభిషేకం నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు.

## పశ్చిమ ఆసియా టెన్షన్: వేలాది విమానాలు రద్దు..

**లోక్‌సభలో కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు**



న్యూఢిల్లీ : పశ్చిమ ఆసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతల కారణంగా వేలాది విమాన సర్వీసులను రద్దు చేయాల్సి వచ్చిందని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. సోమవారం నాడు పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల సందర్భంగా ఆయన లోక్‌సభలో ఈ వివరాలను వెల్లడించారు. ఈ సంక్షోభం వల్ల భారత విమానయాన సంస్థలు 4,335 విమానాలను, విదేశీ సంస్థలు 1,187 విమానాలను రద్దు చేశాయని ఆయన పేర్కొన్నారు. ప్రయాణికుల భద్రతకే ప్రభుత్వం, విమానయాన సంస్థలు అత్యంత ప్రాధాన్యత ఇస్తాయన్నారు. "సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో గగనతలాన్ని మూసివేసినప్పుడు అక్కడ విమానాలు నడపాల్సిన అవసరం లేదు" అని ఆయన స్పష్టం చేశారు. అయితే, విమానాల రద్దుతో అంతరాయం ఏర్పడినప్పటికీ, ఈ ఉద్రిక్త పరిస్థితుల మధ్య కూడా దాదాపు 2,19,780 మంది ప్రయాణికులు ప్రయాణించినట్లు మంత్రి తెలిపారు. భారత విమానయాన నియంత్రణ సంస్థ (డీజీసీఏ), పౌర విమానయాన మంత్రిత్వ శాఖ అధికారులు ప్రభావిత ప్రాంతాల అధికారులతో నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితిని సమీక్షిస్తున్నారని వివరించారు. ఆయా ప్రాంతాల్లో గగనతలం తిరిగి తెరుచుకున్న తర్వాతే విమాన సర్వీసులు సాధారణ స్థితికి వస్తాయని రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.

# ఎడిటోరియల్

## కత్తిదించు ట్రంప్.. ఎత్తు శాంతి పతాక!

ఇరాన్‌కు వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్‌లు నిర్హేతుకంగా ప్రారంభించిన యుద్ధం బాధిత దేశాన్ని ధ్వంసం చేస్తోం. పశ్చిమాసియా అంతటా అల్ల కల్లోలం సృష్టిస్తోం. ఆ యుద్ధ ప్రభావాలు ఇరాన్‌కు, పశ్చిమాసియాకు మాత్రమే పరిమితం కావడం లేదు. దాని పర్యవసానాలు సమస్త దేశాలనూ సమస్యల సుడిలోకి నెట్టివేస్తున్నాయి.ఫిబ్రవరి 28న ప్రారంభమైన అమెరికా--ఇజ్రాయెల్ 'ఆపరేషన్ ఎపిక్ ఫ్యూరీ'తో ఇరాన్‌లో అపార ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవించిం. అయితే ఆ దేశం ఆత్మస్థైర్యాన్ని కోల్పోలేదు, శత్రువుకు లొంగలేదు. యుద్ధ విషమ పరీక్షలో ఇరాన్ ఓడిపోలేదు. అయతొల్లా ఖమేనీతో సహా దేశ అగ్ర నాయకులు అందరూ యుద్ధం మొదటి రోజునే హతమయ్యారు. కొంత పెనుగులాటతోనే ఇరాన్ కొత్త అధినేతను ఎన్నుకున్న.. సైనిక శ్రేణులకు కొత్త నాయకులను నియమించిం. కొత్త అధినేతను, సైనికాధికారులనూ తుదముట్టిస్తామని అమెరికా-- ఇజ్రాయెల్ ప్రకటించాయి. టెహ్రాన్, సనాందాజ్, ఇస్ఫహాన్ తదితర ప్రధాన నగరాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇంతవరకు దాదాపు 1300మం ఇరానియన్లు హతమయ్యారు, పదివేల మంది గాయపడ్డారు. అమెరికన్ క్షిపణి ఒకటి ఒక పాఠశాలను భస్మీపటలం చేసిం. ఈ భయానక ఘటనలో 168 మం బాలలు, 14 మంది ఉపాధ్యాయులు మాడి మసైపోయారు. ఆ చిన్నారులు చేసిన నేరమేమిటి? వారి గురువులు పాల్పడిన పాపమేమిటి?ఇరాన్‌లో సంభవించిన విధ్వంసాన్ని రేఖామాత్రంగా పేర్కొంటాను: క్షిపణి ప్రయోగ వేదికలు, సైనిక దళాల స్థావరాలు, నౌకాదళ ఆస్తులు, వాయుతల రక్షణ కేంద్రాలు, ఉత్పత్తి సదుపాయాలు; గృహాలు, పాఠశాలలు, ఆస్పత్రులు; చమురు నిల్వ కేంద్రాలు (ఇవి ఇంకా భగభగ మండుతూనే ఉన్నాయి); నీటి సరఫరా కేంద్రాలు మొదలైన ప్రాథమిక పౌర సదుపాయాలు; ముప్పులో పడిన ప్రజారోగ్యం; కనీవినీ ఎరుగనిరీతిలో పర్యావరణ విధ్వంసం.ఇరాన్‌లో పాలనా వ్యవస్థ స్వభావాన్ని పక్కన పెట్టి ఇరానియన్ల యోగక్షేమాలపై మన దృష్టిని కేంద్రీకరిద్దాం. ఇంత భయంకర విధ్వంసానికి లోను చేసేందుకు వారు చేసిందేమిటి? ఇజ్రాయెల్ ప్రోత్సాహంతో యుద్ధానికి గిన అమెరికా.. ఇరాన్‌పై చేసిన ఆరోపణల్లో నిజమెంత? ఇరాన్ పెద్ద ఎత్తున శుద్ధిచేసిన యురేనియంను నిల్వచేసుకుందని, అణ్వస్త్రాల అభివృద్ధిని దాదాపుగా పూర్తి చేసిందని అమెరికా ఆక్రోశించిం. ఖతార్ మధ్యవర్తిత్వంలో ఇరాన్‌తో చర్చలకు అమెరికా పూనుకున్న. అయినా యుద్ధం ప్రారంభమయ్యే సూచనలను పసిగట్టిన ఒమన్ విదేశాంగమంత్రి వాషింగ్టన్‌కు వాయువేగాన వెళ్లి 'శుద్ధి చేసిన యురేనియంను నిల్వ చేసుకోకుండా ఉండేందుకు' ఇరాన్ అంగీకరించిందని, అలాగే ఎట్టి పరిస్థితులలోనూ 'అణ్వస్త్రాల తయారీకి పూనుకోబోమని' కూడా ఇరాన్ హామీ ఇచ్చిందని సవివరంగా నివేంచారు. అయినా ఒమన్ మాటను ట్రంప్ ఖాతరు చేయలేదు. ఇరాన్ హామీలను తోసిపుచ్చారు.. ఖతార్ మధ్యవర్తిత్వంలో జరుగుతున్న చర్చలను నిపివేసి, ఇరాన్‌పై యుద్ధదాడులకు ఆదేశించారు.ఇజ్రాయెల్ విస్తరణవాదానికి ఇరాన్ ఒక పెద్ద అవరోధం కావచ్చు కానీ, అమెరికాకు ఇరాన్ ఏ విధంగానూ ముప్పు కాదు. 2025 జూన్‌లో ఇరాన్‌కు వ్యతిరేకంగా 'ఆపరేషన్ మిడ్‌నైట్ హ్యామర్' పేరిట అమెరికా న్యాయ విరుద్ధమైన దాడులు నిర్వహించింది. ఆ దాడుల అనంతరం 'ఇరాన్‌లో యురేనియం శుద్ధి సదుపాయాలను పూర్తిగా నిర్మూంచినట్టు' అమెరికా ప్రకటించింది. మరి మిడ్‌నైట్ హ్యామర్‌లో ఆ విధంగా నష్టపోయిన తరువాత కూడా ఇరాన్ ఎలా అణ్వస్త్రాలను అభివృద్ధి చేసుకున్న? అవి ఎక్కడ ఉన్నాయి? వాటి విషయమై ఐక్యరాజ్యసమితికి ఒక నివేక సమర్పించాలని అంతర్జాతీయ అణు ఇంధన సంస్థకు అమెరికా విజ్ఞప్తి చేసిందా? అలా విజ్ఞప్తి చేయడం అమెరికా నైతిక బాధ్యత కాదా? అయినా.. ఏ దేశం అణ్వస్త్రాలను కగి ఉండా, ఏ దేశం ఆ మారణాయుధాలను కగి ఉండకూడదని నిర్ణయించే, నిర్దేశించే అధికారం అమెరికాకు ఎక్కడుంది? భారత్, పాకిస్థాన్, ఉత్తర కొరియాలలో కూడా జోక్యం చేసుకుని ఆయా దేశాల అణ్వస్త్రాల తయారీ సామర్థ్యాన్ని పూర్తిగా తుడిచిపెట్టేందుకు కూడా అమెరికా నిర్ణయం తీసుకుంటుందా?పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌కు శత్రువులు ఉన్నారు. పాలస్తీనియన్ల భూ భాగాలలో 1948లో ఇజ్రాయెల్‌ను ఏర్పాటు చేసినప్పుడే ఆ శత్రుత్వం ప్రజ్వర్లింది. అయినప్పటికీ కాలక్రమంలో ఇస్లామిక్ దేశాలతో సహా సమస్త ప్రపంచమూ ఇజ్రాయెల్ ఉనికిని గుర్తించిం. పాలస్తీనా విభజన ప్రణాళిక (1947)కు వ్యతిరేకంగా భారత్ ఓటు వేసినప్పటికీ 1950 సెప్టెంబర్‌లో ఇజ్రాయెల్‌ను అధికారికంగా గుర్తించిం. 1992లో ఆ దేశంతో పూర్తిస్థాయి దౌత్య సంబంధాలను నెలకొల్పుకున్న. వాణిజ్యం, సైనిక సహకారం, గూఢచర్య సమాచారం పరస్పరం ఇచ్చి పుచ్చుకోవడం తదితర విషయాలలో ఉభయ దేశాల మధ్య సంబంధాలు సుస్థిరంగా వర్థిల్లుతున్నాయి. పశ్చిమాసియా వివాదాలు, సంఘర్షణల్లో భారత్ ఇప్పటివరకు సంయమన వైఖరితో వ్యవహరిస్తూ వస్తోం. అయితే ఇటీవల భారత్ ఇజ్రాయెల్ పక్షపాతిగా వ్యవహరిస్తోం. ఈ ఏడా మార్చి 12న ఇరాన్‌ను మాత్రమే ఖండిస్తూ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ప్రతిపాదించిన తీర్మానానికి భారత్ మద్దతునిచ్చిం. షియా దేశాల కూటమికి, ప్రభవిస్తోన్న సున్నీ దేశాల కూటమికి వ్యతిరేకంగా భారత్, గ్రీస్, సైప్రస్, అరబ్, ఆఫ్రికన్, మధ్యధర సముద్ర తీరస్థ దేశాలు ఒక కూటమిగా ఏర్పడాలని ఇజ్రాయెల్ ప్రధానమంత్రి ప్రతిపాంచినప్పుడు దానిపై భారత్ మాటమాత్రంగానైనా నిరసన తెలుపలేదు!ఇరాన్‌పై యుద్ధానికి పోవడంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లక్ష్యాలు ఏమిటి? తొలుత 'ఇరాన్‌ను అణ్వస్త్ర రహితం చేయడం' అని ప్రకటించారు. ఆ తరువాత 'ఇరాన్ సైనిక సామర్థ్యాల సంపూర్ణ నిర్మూలన' అని నిర్దేశించుకున్నారు. పిదప, పాలనా వ్యవస్థ మార్పుగా ప్రకటించారు. ఇప్పుడు ఇరాన్ బేషరతుగా లొంగిపోవాలని ట్రంప్ గర్జిస్తున్నారు. 'మీ ప్రభుత్వాన్ని కూలదోయండి, దేశ పాలనను మీ చేతుల్లోకి తీసుకోండి, మీకు ఇదొక అవకాశం' అని ట్రంప్ చేసిన విజ్ఞప్తిని ఇరానియన్లు ఏ మాత్రం పట్టించుకోనేలేదు.ట్రంప్ దుస్సాహసం ఫలితంగా చమురు ధరలు మిన్నంటాయి. బ్యారెల్ చమురు ధర 100 డాలర్లకు పైగా పెరిగిం. అమెరికాలో ద్రవ్యోల్బణం పెచ్చరిల్లుతోం. అంతేనా? ట్రంప్ పాలన పట్ల అసంతృప్తి తీవ్రమవుతోం. ఇరాన్ నియంత్రణలో ఉన్న హోర్మూజ్ జలసంధి ద్వారా ఆయిల్ ట్యాంకర్ల రాకపోకలు నిచిపోయాయి. మన దేశంలో ఎల్‌పీజీ సిండర్ల కొరత ఏర్పడిం. ధరలు పెరిగిపోతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలుతున్నాయి. యుద్ధ వ్యయాలు రోజుకు 200 కోట్ల డాలర్లు అని నిపుణులు అంచనా వేశారు. ఇరానియన్లు, ప్రపంచ ప్రజలు చెల్లిస్తున్న మూల్యం అగణితమైనది కాదూ?'యుద్ధం క్రూరమైనది, నిరర్థకమైనది, మూర్ఖమైనది' అని జనరల్ ఐసెన్ హోవర్ (రెండో ప్రపంచ యుద్ధంలో మిత్ర రాజ్యాల సేనలకు నేతృత్వం వహించిన సైనికాకారి, 1950వ దశకంలో అమెరికా అధ్యక్షుడు) అన్నారు. ఆయన అనుభవపూర్వకంగా చెప్పిన సత్యమ. నాలుగు సంవత్సరాల క్రితం పొరుగు దేశం ఉక్రెయిన్‌ను రష్యా దురాక్రమించిం. అంతిమ విజయం రష్యాకు ఇంకా యోజనాల దూరంలో ఉన్న. ఒక పక్క గెలుపు అసాధ్యంగా ఉండగా మరో పక్క రష్యా రుణ భారం పెరిగిపోయిం. చమురు ఎగుమతుల ఆదాయం తగ్గిపోతోం. ఒకనాడు హిట్లర్ సేనను మట్టి కరిపించిన రష్యా సైన్యం ఇప్పుడు కిరాయి సైనికులను

# ప్రజా సమస్యలను సంతృప్తికరంగా పరిష్కరించాలి - ఎస్పీ ఉమామహేశ్వర్

### జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక‌ 59 మంది అర్జీదారుల నుంచి వినతులు




రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 16: ప్రజల నుంచి వచ్చే అర్జీలు పునరావృతం కాకుండా చట్టపరంగా విచారించి సంతృప్తికరంగా పరిష్కరించాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో వరకట్న వేధింపులు, కుటుంబ వివాదాలు, భూ తగాదాలు, ఆర్థిక లావాదేవీలు తదితర సమస్యలతో మొత్తం 59 మంది అర్జీదారులు తమ ఫిర్యాదులను ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు.ఎస్పీ ఉమామహేశ్వర్ ప్రతి అర్జీదారుని సమస్యను కూలంకషంగా విని, సంబంధిత పత్రాలను పరిశీలించారు. అనంతరం ఫిర్యాదులను నిర్దిష్ట గడువులోగా విచారించి ఫిర్యాదిదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీస్ అధికారులకు ఆదేశించారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో వచ్చే అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా చట్ట పరిధిలో విచారణ జరిపి సత్వర పరిష్కారం చూపాలని ఆయన సూచించారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఎస్పీ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీసీఎస్ డీఎస్పీ పి. జగదీష్ నాయక్, పీజీఆర్ఎస్ సెల్ ఎస్ఐ లక్ష్మీరాజ్యం తదితర పోలీస్ అధికారులు,



సిబ్బంది పాల్గొన్నారు.

# 10వ తరగతి పరీక్షలకు పటిష్ట పోలీస్ బందోబస్తు

### జిల్లాలోని 82 పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా‌ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహణకు చర్యలు: ఎస్పీ ఉమామహేశ్వర్



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 16: రాష్ట్రవ్యాప్తంగా సోమవారం ప్రారంభమైన పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు బాపట్ల జిల్లాలోని అన్ని పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు.జిల్లాలో మొత్తం 82 పరీక్షా కేంద్రాల వద్ద పోలీస్ అధికారులు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసులు నిరంతరం నిఘా ఉంచి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు సెల్‌ఫోన్లు, స్మార్ట్‌వాచీలు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు తీసుకెళ్లకుండా తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద గుమికూడే వ్యక్తులను నియంత్రిస్తూ పరీక్షలకు సంబంధం లేని వ్యక్తులు పరిసర ప్రాంతాల్లో తిరగకుండా చర్యలు చేపట్టామని పేర్కొన్నారు.అలాగే పరీక్షలు జరుగుతున్న కేంద్రాల సమీపంలో ఉన్న జిరాక్స్, ఇంటర్నెట్, ప్రింటింగ్ షాపులు తెరవకుండా ముందస్తు చర్యలు తీసుకున్నామని తెలిపారు. పరీక్షలు ఎలాంటి అంతరాయం లేకుండా సజావుగా జరిగేలా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారని



చెప్పారు.పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించకూడదని ఎస్పీ హెచ్చరించారు. విధుల్లో అలసత్వం ప్రదర్శించినా, అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకున్నా సంబంధిత సిబ్బందిపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# చందోలులో వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ఇఫ్తార్ విందు

### ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేసిన ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ‌ మత సామరస్యానికి చిహ్నంగా కార్యక్రమం



రాయల్ జర్నలిజం(పిట్టలవానిపాలెం) మార్చి 16: మండలం చందోలు గ్రామంలో పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముస్లిం సోదర సోదరీమణులకు ఘనంగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే, వేగేశన ఫౌండేషన్ చైర్మన్ వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ముస్లిం సోదరులతో కలిసి ఉపవాస విరమణ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు వడ్డించి వారితో కలిసి భోజనం చేశారు. కార్యక్రమం మత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ మాసం క్రమశిక్షణ, దాతృత్వం మరియు ఆధ్యాత్మికతకు ప్రతీక అని పేర్కొన్నారు. చందోలు గ్రామం మరియు పిట్టలవానిపాలెం మండలంలోని ముస్లిం సోదరులందరూ సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. కులమతాలకు అతీతంగా అందరూ కలిసిమెలిసి జీవించడమే వేగేశన ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.గత కొన్ని సంవత్సరాలుగా బాపట్ల నియోజకవర్గంలో వేగేశన ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు అండగా నిలుస్తోందని స్థానికులు తెలిపారు. ప్రతి ఏడాది రంజాన్ మాసంలో





నియోజకవర్గ వ్యాప్తంగా ఇఫ్తార్ విందులను నిర్వహించడం ద్వారా ముస్లిం సోదరులతో ఆత్మీయతను పంచుకుంటున్నారని పేర్కొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజును అభినందిస్తూ ఆయన సేవా కార్యక్రమాలను ప్రశంసించారు. ప్రజలతో ఆత్మీయంగా మెలుగుతూ సామాజిక సేవలో ముందుండటం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో వేగేశన ఫౌండేషన్ ప్రతినిధులు, మండల ప్రముఖులు, గ్రామ పెద్దలు మరియు పెద్ద సంఖ్యలో ముస్లిం సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ పరిశీలించిన కలెక్టర్

రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 16:
ఒంగోలు నగరంలోని మామిడిపాలెం భాగ్యనగర్ నందు గల ఈవీఎం గోడౌన్ ను సోమవారం ప్రకాశంజిల్లా కలెక్టర్ పి. రాజబాబు పరిశీలన చేశారు. పరిశీలనకు వచ్చిన జిల్లా కలెక్టర్ ని దామరాజు క్రాంతికుమార్ సన్మానించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ప్రతి మూడు నెలలకు ఒక సారి ఈవీఎం గోడౌన్ పరిశీలనలో బాగంగా ప్రకాశం జిల్లాకు సంబందించిన నియోజకవర్గల ఈవీఎంలు, వీవీ ప్యాడ్స్, కంట్రోల్ యూనిట్స్, బ్యాలేట్ యూనిట్లను గుర్తింపు పొందిన రాజకీయపార్టీ ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ పరిశీలించారు. గోడౌన్ లోపల, ఈవీఎం పెట్టెల పరిస్థితి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో ఓబులేసు, జిల్లా ఎలక్షన్ సెల్ సూపరెంటెండ్ శ్రీనివాసరావు, పొలిటికల్ పార్టీల ప్రతినిధులు వైసీపీ తరుపున దామరాజు క్రాంతికుమార్, టీడీపీ నుండి కాసుకుర్తి అంకరాజు, బీజేపీ గుర్రం సత్యనారాయణ, కాంగ్రెస్ రసూల్, బీఎస్పీ గోపి రాజ్, రాజశేఖర్ రెడ్డి, ఉపేంద్ర, నవీన్, ఒంగోలు తహసీల్దార్ మధుసూదన్, తహసీల్దార్ ఆఫీస్ పద్మజ నాయుడు, సలోమి, అరుణ, సాయి, మంజు, దేవరాజు,దాసు, జిల్లా ఎన్నికల సెల్ అధికారులు పాల్గొన్నారు.



RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలంతో తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం



రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 16:
అమరజీవి పొట్టి శ్రీరాములు త్యాగ ఫలంతో తెలుగు వారికి ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిందని వైసీపీ నాయకులు తెలిపారు. ఒంగోలులోని వైసీపీ జిల్లా పార్టీ కార్యాలయంలో పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారిని స్మరించుకుంటూ 2 నిముషాలు మౌనం పాటించారు. వక్తలు మాట్లాడుతూ అమరజీవి చేసిన 58 రోజులు ఆమరణ నిరాదీక్ష వలన తెలుగు వారికి ఒక ప్రత్యేక రాష్ట్రం వచ్చిందని కొనియాడారు. రాష్ట్రం ఏర్పడక ముందు మద్రాస్ వసూలుగా ఉండేదని శ్రీరాములు లాంటి త్యాగధనుల వలన ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి తెలుగు వారి కీర్తి ప్రతిష్టలు ప్రపంచానికి తెలిసాయని కొనియాడారు. శ్రీరాములు జయంతి సందర్భంగా స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, వాణిజ్య విభాగం అధ్యక్షులు కుప్పం ప్రసాద్, వైసీపీ స్టేట్ జాయింట్ సెక్రటరీ దామరాజు క్రాంతికుమార్, రొండా అంజిరెడ్డి, దేవరపల్లి అంజిరెడ్డి, పల్నాటి రవీంద్రారెడ్డి, రాయని వెంకటరావు, తాతపూడి కరుణాకర్, పేరం ప్రసన్న, మీరవలి, ప్రసాద్, మేళం మధు, జిలాని బాషా, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వాహనదారులు ట్రాఫిక్ రూల్స్ పాటించండి




రాయల్ జర్నలిజం (కంభం)మార్చి 16 :
ఈరోజు మార్కాపురం శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి మార్కాపురం పట్టణంలోని కంభం బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాఫిక్ సిగ్నల్స్ ను ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల మార్కాపురం జిల్లా కేంద్రంగా మార్కాపురం పట్టణం ఏర్పాటు చేయటంతో ట్రాఫిక్ రద్దీ పట్టణంలో విపరీతంగా పెరిగిందని పోలీస్ శాఖ వారి రిక్వెస్ట్ మేరకు 20 లక్షల రూపాయలతో ఈ ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఏర్పాటు చేశామని అన్నారు. వాహనదారులు తగు జాగ్రత్తలతో ట్రాఫిక్ సిగ్నల్స్ ను ఫాలో కావాలని క్రాస్ లైన్ వంటి పనులు చేయవద్దని తద్వారా పట్టణంలో ట్రాఫిక్కును నియంత్రిద్దామని వాహనదారులను కోరారు.

# కళ్యాణ మండప నిర్మాణానికి రూ. లక్ష విరాళం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 16:
మండలంలోని చల్లారెడ్డిపాలెం పంచాయతీ కొత్తపాలెం రోడ్డులోని శ్రీ క్షిప్రప్రసన్న దత్తక్షేత్రంలో నూతనంగా నిర్మించనున్న శ్రీ అనఘా లక్ష్మీ సమేత దత్తాత్రేయ స్వామివారి కళ్యాణ మండప నిర్మాణానికి మండలంలోని కొత్తపేట పంచాయతీ శ్రీ లక్ష్మీశ్రీనివాస హౌసింగ్ కాలని వాస్తవ్యులు ఐటీసీ లిమిటెడ్ ఐఎల్‌టీడీ చీరాల డివిజన్ రిటైర్డ్ ఇంజనీర్ అరవపల్లి కోటేశ్వరరావు తన ధర్మపత్ని సత్యవతి జ్ఞాపకార్థం రూ. 1, 11, 116 విరాళాన్ని దత్తక్షేత్రం కన్వీనరు కరణం ప్రమీలా దేవికి సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతకు దత్తక్షేత్రం తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో దాత కోటేశ్వరరావు కుటుంబసభ్యులు పాల్గొన్నారు

# మున్సిపల్ గార్డ్స్‌కు వస్త్రాలు, పేదలకు కండువాలు పంపిణీ



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 16:
అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా ఎన్అర్ అండ్ పీఎం హైస్కూలు వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మునిసిపల్ సెక్యూరిటీ గార్డ్స్ ముగ్గురికి నూతన వస్త్రములు బహుకరించి, 55 మంది పేదలకు కండువాలు పంపిణీ చేసి, అల్పాహారం అందజేశారు. చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భారతదేశ స్వాతంత్ర్య సమరయోధుడు, గాంధేయవాది, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణకు మూలపురుషుడు, హరిజనోద్ధరణ కొరకు కృషి చేసిన అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి సందర్భంగా ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూలు గ్రౌండ్ నందు సోమవారం అమరజీవి చిత్రపటానికి, పట్టణంలోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలదండ వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ప్రెసిడెంట్ పోలుదాసు రామకృష్ణ, చారగుళ్ళ గురుప్రసాద్, కూనిశెట్టి శ్రీనివాసరావు, పెరుమాళ్ళ శివప్రసాద్, సుధాకరరావు, నారాయణమూర్తి, తుకారాం, రమణారావు, శ్రీనివాసరావు, చెంగలరాయుడు, లాల్, సత్యనారాయణ, వాకింగ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో కార్పొరేట్ స్థాయి వైద్యం అందాలి - ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ

## పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఆసుపత్రి పరిశీలన, రోగులకు సకాలంలో మెరుగైన సేవలు అందించాలని సూచనలు



రాయల్ జర్నలిజం(పిట్టలవానిపాలెం) మార్చి 16: నిరుపేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. సోమవారం పిట్టలవానిపాలెం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఆయన సందర్శించి అక్కడి వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను ఎమ్మెల్యే పరిశీలించి రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం వైద్య సిబ్బంది, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగికి సకాలంలో వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని వైద్య సిబ్బందికి సూచించారు. అత్యవసర సేవల విషయంలో ఎలాంటి అలసత్వం ప్రదర్శించకూడదని ఆదేశించారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలు, అవసరమైన పరికరాల వివరాలను అందజేయాలని కమిటీ సభ్యులను కోరారు. వాటి పరిష్కారానికి త్వరితగతిన నిధులు మంజూరు చేయించి ఆసుపత్రిని ఆధునీకరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఆసుపత్రిలో అవసరమైన మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండేలా చూసుకోవాలని, పేద ప్రజలు బయట మందులు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి రాకూడదని స్పష్టం చేశారు. ఆసుపత్రి ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుతూ పారిశుధ్య నిర్వహణలో రాజీ పడకూడదని సిబ్బందికి సూచించారు. ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికీ మెరుగైన ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. పిట్టలవానిపాలెం ప్రభుత్వ ఆసుపత్రిని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు తన వంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది సేవా దృక్పథంతో పనిచేసి ప్రజల




నమ్మకాన్ని గెలుచుకోవాలని ఆయన సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామస్తుల సొంత నిధులతో సీసీ కెమెరాలు - మంతెనవారిపాలెం ఆదర్శ గ్రామం

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, ఎస్పీ ఉమామహేశ్వర్ చేతుల మీదుగా నిఘా వ్యవస్థ ప్రారంభం



రాయల్ జర్నలిజం(పిట్టలవానిపాలెం) మార్చి 16: ప్రభుత్వ నిధుల కోసం ఎదురు చూడకుండా గ్రామ భద్రత కోసం గ్రామస్తులే ముందుకు వచ్చి సొంత నిధులతో సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం ఆదర్శనీయమని బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు అన్నారు. పిట్టలవానిపాలెం మండలం మంతెనవారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల నిఘా వ్యవస్థను జిల్లా ఎస్పీ తుమ్మగుంట ఉమామహేశ్వరు తో కలిసి ఎమ్మెల్యే ఘనంగా ప్రారంభించారు. గ్రామంలోని ప్రతి సందు, ప్రధాన కూడళ్లను కవర్ చేసే విధంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ద్వారా గ్రామంలో జరిగే కార్యకలాపాలపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా చర్యలు తీసుకున్నారు. కెమెరాల లైవ్ దృశ్యాలను పరిశీలించేందుకు స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్‌పీహెచ్ఎస్)లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. ఈ కంట్రోల్ రూమ్‌ను ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, ఎస్పీ ఉమామహేశ్వరు సందర్శించి కెమెరాల పనితీరును స్వయంగా పరిశీలించారు. గ్రామస్తులు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి గ్రామ భద్రతకు ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని వారు ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం మంతెనవారిపాలెం గ్రామస్తులు చూపిన చొరవ ప్రశంసనీయమన్నారు. ఊరి భద్రత కోసం అందరూ ఒక్కటిగా నిలబడి సొంత ఖర్చులతో నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం గొప్ప విషయమని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలను అరికట్టడంలో, నేరాలను నియంత్రించడంలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని చెప్పారు. ప్రత్యేకంగా పాఠశాల ఆవరణలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయడం వల్ల విద్యార్థులకు కూడా భద్రత కలుగుతుందని తెలిపారు. రాష్ట్రంలోని ప్రతి గ్రామం మంతెనవారిపాలెం గ్రామాన్ని ఆదర్శంగా తీసుకుని ఇలాంటి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ, ప్రస్తుత సమాజం సాంకేతిక విప్లవం వైపు వేగంగా పరుగులు తీస్తోందని, ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు సీసీ కెమెరాల సాంకేతికతను విస్తృతంగా వినియోగించుకుంటున్నాయన్నారు. ఇప్పుడు ఈ పరిజ్ఞానం గ్రామాల స్థాయి వరకు అందుబాటులోకి రావడం శుభపరిణామమని, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ఇటువంటి సాంకేతికతను ప్రోత్సహిస్తుందని వెల్లడించారు. మంతెనవారిపాలెం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ సీసీ కెమెరాలు కేవలం ఒక సాంకేతిక వ్యవస్థ మాత్రమే కాకుండా, నేరాల నియంత్రణకు, నేర పరిశోధనలో పోలీసులకు ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ గారు వివరించారు. ఈ కెమెరాల నిఘా వల్ల నేరస్తులు తప్పు చేయడానికి భయపడతారని, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు, ట్రాఫిక్ నియంత్రణకు, ముఖ్యంగా మహిళలు, చిన్నపిల్లల రక్షణకు ఇవి ఒక రక్షణ వలయంలా పనిచేస్తాయని పేర్కొన్నారు. ఈ వ్యవస్థను నిరంతరం పర్యవేక్షించాలని గ్రామస్తులకు సూచించారు. అలాగే, త్వరలోనే మంతెనవారిపాలెం గ్రామాన్ని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించే ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.




# తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములు




రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 16:
తెలుగు వారి ఆత్మగౌరవం కోసం, ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి తెలిపారు. అమరజీవి పొట్టి శ్రీరాములు 125 జయంతి సందర్భంగా ఒంగోలు నగరంలోని ప్రకాశం జిల్లా జిల్లా కేంద్ర గ్రంథాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు జయంతి నిర్వహించారు. ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ముప్పవరపు సుచిత్ర వీరయ్య చౌదరి సోమవారం పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాల అలంకరణ చేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలుగు రాష్ట్రము ఏర్పాటుకు, తెలుగు వారి ఆత్మగౌరవం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుడు పొట్టి శ్రీరాములును స్మరించుకోవడం మన బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం ఇంచార్జి డిప్యూటీ లైబ్రేరియన్ కాళహస్తి సంపూర్ణ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు ప్రాచీన అధ్యయన కేంద్రం సత్కారం అందుకోనున్న జాలాది మోహన్



రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 16:
ఈ నెల 18న నెల్లూరుకు చెందిన తెలుగు ప్రాచీన అధ్యయన కేంద్రం ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక పరాభవ ఉగాది కవి సమ్మేళనం జరగనుంది. ఈ కవిసమ్మేళనానికి నాగులుప్పలపాడు మండలం కనపర్తికి చెందిన కవి, రచయిత జాలాది మోహన్ బాబును తెలుగు అధ్యయన కేంద్రం ఆహ్వానించారు. గత 30 సంవత్సరాలుగా చేస్తున్న సామాజిక, సాహిత్య, సాంస్కృతిక సేవలకు ప్రోత్సాహకంగా ప్రముఖుల సమక్షంలో జాలాది మోహన్ ను ఘనంగా సత్కరించనున్నాయి. జాలాది మోహన్ వ్యక్తిత్వ వికాసకులుగా వేలాది మంది విద్యార్థులకు దిశా నిర్దేశం చేసారు, చేస్తున్నారు. మద్యపాన నిషేదించాలని పోరాటం చేసారు. కరోనా సమయంలో వేలాది మందికి, అన్నదానం, వస్త్రదానం చేసారు. సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ ద్వారా వందలాదిమంది కవులను, కళాకారులను సత్కరించారు. జాలాది మెహన్ సూపర్ స్టార్ కృష్ణ కళాపరిషత్ స్థాపించి తెలుగు భాష, సాహిత్యం, తెలుగు కళల పరిరక్షణకు నిరంతరాయంగా విశేష కృషి చేస్తున్నారు. వేలాదిమందికి వ్యక్తిత్వ వికాసంలో శిక్షణ ఇచ్చారు. అనేక పురస్కారాలు పొందారు. ఆంధ్రప్రదేశ్ రచయితల సంఘం, అభయ కళారాధన, ప్రకాశం రచయితల సంఘం, స్టెప్, గజల్ చారిటబుల్ ట్రస్ట్, తెలుగు అకాడమి, నేషనల్ బుక్ ట్రస్ట్, మల్లవరపు జాన్ మధురసాహిత్య భారతి, సహజ సాహితి, ప్రపంచ తెలుగు మహాసభలు, పీఎంకెమ్ ఆర్ట్స్, రాంకీ ఫౌండేషన్, ఆంధ్ర ప్రదేశ్ సాంస్కృతిక శాఖ, ఆంధ్రప్రదేశ్ హిందీ అకాడమీ, భారతీయ బాషా కేంద్రం మైసూర్, సాహిత్య అకాడమీ న్యూ ఢిల్లీ, కృష్ణా జిల్లా రచయితల సంగం, విద్యాశాఖ బిప్రకాశం డిస్ట్రిక్ట్, జయసింహా మైండ్ డైనమిక్స్, పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా స్మారక కళాపరిషత్ విజయవాడ బుక్ ఫెస్టివల్ సొసైటీ తానా, తానా ప్రపంచవేదిక సిలికానంధ్ర, సిద్దార్ధ అకాడమీ, విజయవాడ, గాంధీ దేశం వెల్ఫేర్ ట్రస్ట్, మల్లెతీగ, మానవత, గుంటూరు, ఆంధ్ర సారస్వత పరిషత్ ఆంధ్ర ప్రదేశ్ సాహిత్య అకాడమీ, సూపర్ స్టార్ కృష్ణ లిటరరీ అసోసియేషన్, చైతన్య విద్యా సంస్థలు, గ్లోబల్ హెల్ప్ ఫౌండేషన్, ఇంకా అనేక జాతీయ, అంతర్జాతీయ సంస్థలు ప్రశంస పత్రాలతో జాలాది మోహన్ ను అభినందించి పురస్కారాలు అందించి ఘనంగా సత్కరించాయి. ఈ సందర్భంగా జాలాది మోహన్ను పలువురు కవులు, రచయితలు, సాహిత్యాభిమానులు అభినందనలు తెలియజేశారు.

# పొట్టి శ్రీరాములు త్యాగం ఎన్నటికీ మర్చిపోలేనిది- ఎమ్మెల్యే కొండయ్య

రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 16:
తెలుగు భాష, సంస్కృతి, తెలుగు ప్రజల ఆత్మగౌరవాన్ని కాపాడటానికి పొట్టి శ్రీరాములు చేసిన మహోన్నత త్యాగం ఎన్నటికీ మర్చిపోలేనిదని చీరాల ఎమ్మెల్యే ఎం ఎం. కొండయ్య అన్నారు. తెలుగు ప్రజల ఆకాంక్షను నెరవేర్చేందుకు, ప్రత్యేక రాష్ట్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా పట్టణంలోని కామధేను కాంప్లెక్స్ దగ్గర ఆయన విగ్రహానికి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సోమవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలుగు ప్రజలందరికీ ప్రత్యేక రాష్ట్రం ఉండాలనే ఏకైక ధృఢ నిశ్చయంతో పొట్టి శ్రీరాములు సుదీర్ఘ పోరాటం చేశారని కొనియాడారు. "పొట్టి శ్రీరాములు తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేసిన త్యాగం మనందరిలో దేశభక్తిని, నిస్వార్థ సేవను నింపాలని, ఆయన కేవలం ఆంధ్ర రాష్ట్రం కోసం మాత్రమే పోరాడలేదని, దేశంలో భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు తన ఆత్మార్పణతోనే నాంది పలికారన్నారు. భారతదేశ చరిత్రలోనే ఒక భాషా సమూహం కోసం ప్రాణత్యాగం చేసిన మొట్టమొదటి వ్యక్తి పొట్టి శ్రీరాములు అని తెలిపారు. శ్రీరాములు దీక్ష, త్యాగ ఫలితంగానే కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి, తెలుగు మాట్లాడే ప్రజల కోసం మొట్టమొదటి భాషా ప్రయుక్త రాష్ట్రంగా ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాల్సి వచ్చిందని గుర్తు చేశారు. ఈ చారిత్రక ఘట్టం దేశంలోని ఇతర భాషా సమూహాలకూ స్ఫూర్తినిచ్చి, భాషా ప్రాతిపదికన రాష్ట్రాల పునర్విభజనకు దారి తీసిందని ఆయన పేర్కొన్నారు.



వారి ఆశయాలకు అనుగుణంగా, మన రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో చీరాల ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, మున్సిపల్ ఛైర్మన్ మించాల సాంబశివరావు, వివిధ హోదాలో ఉన్న కూటమి నాయకులు, అధికారులు, పలు ప్రజా సంఘాల ప్రతినిధులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి - జేసీ భావన వశిష్ఠ



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 16: జిల్లా కేంద్రం: ప్రజల సమస్యలను పరిష్కరించే విషయంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రజల నుంచి వచ్చిన అర్జీలను స్వీకరించారు. పీజీఆర్ఎస్‌లో నమోదైన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించాలని ఆమె అధికారులకు ఆదేశించారు. తన పరిధిలో ఉన్న సమస్యలకు అక్కడికక్కడే పరిష్కార మార్గాలు సూచించారు. మరికొన్ని అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదిక ఇవ్వాలని సంబంధిత అధికారులకు సూచించారు. అర్జీలను నిర్లక్ష్యం చేయకుండా గ్రామ స్థాయిలో పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని ఆమె స్పష్టం చేశారు. పీజీఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులకు పలు మార్గదర్శకాలు కూడా జారీ చేశారు.ఈ సందర్భంగా "రైతన్న మీకోసం" కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జేసీ తెలిపారు. వ్యవసాయ శాఖ రూపొందించిన కరపత్రాలు, గోడపత్రాలను ఆమె విడుదల చేశారు. ఈ కార్యక్రమాలు ఈ నెల 16 నుంచి ప్రారంభమై 17, 18, 23, 24, 25 తేదీల్లో గ్రామాల్లో కొనసాగుతాయని తెలిపారు.గ్రామాల్లో నిర్వహించే ఈ కార్యక్రమాలు రైతులకు ఎంతో మేలు చేస్తాయని ఆమె పేర్కొన్నారు. నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు, పెట్టుబడులు--పరిశ్రమలు వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమాల లక్ష్యమన్నారు. రైతులను సంక్షేమం నుంచి సంపద సృష్టించే దిశగా తీసుకెళ్లాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.గ్రామ సచివాలయాల స్థాయిలో ఎనిమిది మంది సభ్యులతో బృందాలను ఏర్పాటు చేసి ప్రతి రోజు ఒక్కో బృందం 30 గృహాలను సందర్శించేలా ప్రణాళికలు రూపొందించాలని ఆమె సూచించారు. రైతు సేవా కేంద్రాల స్థాయిలో ఈ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతిరోజూ జిల్లా రెవెన్యూ అధికారి ఈ కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని సూచించారు.అనంతరం జాతీయ పశు వ్యాధి నియంత్రణ కార్యక్రమం కింద టీకాలు ఈ రోజు నుంచి ఏప్రిల్ 29 వరకు కొనసాగుతాయని తెలిపారు. పశు పోషకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో డీఆర్ఓ జి. గంగాధర్ గౌడ్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అనంతరాజు తదితరులు పాల్గొన్నారు.

# మోసాలకు గురికాకుండా వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలి - జేసీ భావన వశిష్ఠ

రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 16: బాపట్ల జిల్లా కేంద్రం: ప్రజలు ఏ వస్తువులు కొనుగోలు చేసే సమయంలోనైనా మోసాలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండి అవగాహనతో వ్యవహరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ భావన వశిష్ఠ సూచించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నాణ్యమైన ఆహార పదార్థాలు, నాణ్యత ప్రమాణాలతో రూపొందించిన తూనికలు, కొలతల యంత్రాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. వినియోగదారులకు అవగాహన కల్పించే గోడపత్రాలను జేసీ విడుదల చేశారు.ఆహార పదార్థాలను కొనుగోలు చేసే సమయంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆమె సూచించారు. రసాయనాలు కలిపిన ఆహార పదార్థాలను వినియోగించరాదని హెచ్చరించారు. వస్తువులు కొనుగోలు చేసే సమయంలో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పరిశీలించాలని చెప్పారు. ముఖ్యంగా ఐఎస్ఐ గుర్తు ఉన్న వస్తువులనే కొనుగోలు చేయాలని సూచించారు.ఎలక్ట్రానిక్ వస్తువులను కొనుగోలు చేసే సమయంలో బీఐఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని వాటి నాణ్యతను నిర్ధారించుకోవచ్చని తెలిపారు. ప్రతి వస్తువు కొనుగోలు చేసినప్పుడు తప్పనిసరిగా రసీదు తీసుకోవడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పాలు కల్తీగా ఉన్నట్లు అనుమానం వచ్చిన వెంటనే సంబంధిత ప్రభుత్వ కార్యాలయాలకు సమాచారం ఇవ్వాలని కోరారు.ఆహార పదార్థాలు, పానీయాలను ఫ్రీజర్‌లలో ఎక్కువసేపు నిల్వ ఉంచకూడదని చెప్పారు. ఎక్కువకాలం నిల్వ ఉంచితే అవి విషపూరితంగా మారే అవకాశం ఉందని హెచ్చరించారు. ఫ్రీజర్‌లను ఎప్పటికప్పుడు శుభ్రపరుచుకోవాలని సూచించారు. మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందని ప్రజలు గుర్తించాలన్నారు.ఎల్పీజీ గ్యాస్ సరఫరా విషయంలో బాపట్ల జిల్లాలో ఎలాంటి ఇబ్బందులు లేవని జేసీ తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్ సరఫరా విషయంలో ఏవైనా సమస్యలు ఎదురైతే కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలకు గ్యాస్ సిలిండర్ల కొరత రాకుండా



ముందుగానే ఇండెంట్ పంపాలని అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల కార్పొరేషన్ జీఎం శ్రీలక్ష్మి, ఫుడ్ ఇన్స్పెక్టర్ ప్రణీత్, తూనికలు కొలతల శాఖ సహాయ కమిషనర్ లిల్లీ, డీటీఓ పరందామరెడ్డి, వాణిజ్య శాఖ అధికారి గౌరీ, డీసీఐసీ డి. ఇమ్మానియేలు, వినియోగదారుల సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అమరజీవి పొట్టి శ్రీరాములుకు నివాళులు



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 16:
ప్రత్యేక తెలుగు రాష్ట్రం ఏర్పాటుకు ప్రాణాలు అర్పించిన మహనీయుడు అమరజీవి పొట్టి శ్రీరాములు జయంతి కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆయన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎం. రాజేష్ బాబు, ఏపీఎం కె. అంజిబాబు, హౌసింగ్ ఏఈ శ్రీనివాస రావు, ఏవో శ్రీదేవి, టీడీపీ నాయకులు కర్ణ శ్రీనివాసరావు, కోటయ్య, అయ్యప్ప, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. వేటపాలెంలోని రైల్వేస్టేషన్ రొడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం, వేటపాలెం వాసవీ క్లబ్స్, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ ప్రతినిధులు, ఆర్యవైశ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# ఉచిత చలివేంద్రం ప్రారంభం



రాయల్ జర్నలిజం (పొన్నూరు), మార్చి 16: మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాల్లో భాగంగా పొన్నూరులోని తెలగపాలెం రంగా బొమ్మ సెంటర్ దగ్గర 6వ సంవత్సరపు ఉచిత చలివేంద్రం సోమవారం ప్రారంభించారు.?ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజ సేవే లక్ష్యంగా రక్తదాన కార్యక్రమాలతో పాటు, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఏటా చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ చలివేంద్రం ద్వారా స్వచ్ఛమైన త్రాగునీరు ప్రజలకు అందుబాటులో ఉంచుతామని వివరించారు. కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం కార్యదర్శి సింగంశెట్టి శివశంకర్, అసోసియేషన్ ప్రెసిడెంట్ తిరుమలశెట్టి ఉమాశంకర్, కార్యదర్శి గుడివాడ పవన్, ట్రెజరీ చిలకపాటి సింహాద్రి, తిరుమలశెట్టి జాహ్నవి, మేఘనాథ్, స్థానిక ??ప్రజలు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే కొండయ్య



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 16:
మండల కేంద్రమైన వేటపాలెంలో ఆదివారం రాత్రి నిర్వహించిన ఇఫ్తార్ విందులో చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య పాల్గొన్నారు. టీడీపీ నాయకులు షేక్ ఖజ్జి ఆధ్వర్యంలో ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా ముస్లిం మైనార్టీలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రతి ఒక్కరికి స్వయంగా భోజనం వడ్డించారు. పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లింలు ఎంతో కఠోరమైన ఉపవాస దీక్షలు చేస్తుంటారు. ఆకలి విలువ, అలాగే భోజనం విలువ తెలిసే విధంగా ఈ ఉపవాస దీక్షలు ఉంటాయి. రంజాన్ మాసంలో ప్రతి ఒక్కరు ఎక్కడో ఒక చోట సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయం. సేవా గుణం చాటుకుంటున్న వారందరికి ఎమ్మెల్యే కొండయ్య ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. చీరాలలో మత సామరస్యానికి ప్రతీకగా ప్రతి ఒక్కరూ కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవడం చాలా సంతోషం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్ధన్, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాసిక వీరభద్రయ్య, వేటపాలెం గ్రామ పార్టీ అధ్యక్షులు పోతురాజు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సోదరభావంతో కలిసికట్టుగా ఉండాలి - కలెక్టర్ డా. వినోద్ కుమార్

## షాదీఖానాలో ఘనంగా ఇఫ్తార్ విందు, ముస్లిం సోదరులకు ఖర్జూరాలు అందజేసి ఉపవాస విరమణ



రాయల్ జర్నలిజం(బాపట్ల) మార్చి 16: బాపట్ల: సమాజంలో అందరూ సోదరభావంతో కలిసికట్టుగా జీవిస్తూ శాంతి భద్రతలను కాపాడాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ వి. సూచించారు. పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ముస్లిం మైనార్టీ సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక షాదీఖానాలో ఇఫ్తార్ విందును ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ముస్లిం సోదరుల ఉపవాస దీక్షను ముగింప చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఖర్జూరపు పండ్లు అందజేసి ఉపవాస దీక్ష విరమించాలని కోరారు. అనంతరం అందరితో కలిసి నమాజ్‌లో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో కలెక్టర్ స్వయంగా తన చేతులతో వడ్డించి ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో కఠిన ఉపవాస దీక్షలు పాటిస్తూ ప్రజలందరూ క్షేమంగా ఉండాలని దైవాన్ని ప్రార్థించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఖురాన్ గ్రంథం అవతరించిన ఈ పవిత్ర మాసంలో ముస్లిం సోదరులు ఉపవాస దీక్షలు నిర్వహించడం విశిష్టమైన సంప్రదాయమన్నారు. సమాజంలో ప్రజలందరూ క్షేమంగా ఉండాలని ప్రార్థించడం మంచి పరిణామమని తెలిపారు. ముస్లిం కుటుంబాలు తమ పిల్లలకు లింగభేదం లేకుండా విద్యాబుద్ధులు నేర్పించాలని కలెక్టర్ సూచించారు. ముస్లిం యువత బాగా చదువుకొని ఆరోగ్యంగా ఎదగాలని ఆకాంక్షించారు. దేశ స్వాతంత్ర సమరంలోనూ, దేశ అభివృద్ధిలోనూ ముస్లిం సోదరులు విశేష సేవలు అందించారని గుర్తుచేశారు. అల్లా ఎల్లప్పుడూ ముస్లిం ప్రజలను దీవించాలని కోరుకున్నారు. ప్రస్తుతం అంతర్జాతీయ పరిస్థితుల నేపథ్యంలో మక్కా పుణ్యక్షేత్రానికి వెళ్లే యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. బాపట్ల జిల్లాలో నుంచి మక్కా యాత్రకు వెళ్లేవారికి కూడా ప్రయాణ సౌకర్యాల విషయంలో అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్ద ఖలీల్ లాఖాన్ జిల్లా కలెక్టర్‌కు ఖురాన్ గ్రంథాన్ని బహుమతిగా అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా అధికారి జుబేర్, మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి, ముస్లిం మత పెద్దలు కరీముల్లా సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



# పశు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 16: పశు వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని బాపట్ల జిల్లా పశు వైద్య శాఖ అధికారి వేణుగోపాల్ చెప్పారు. బాపట్ల మండలం బసివిరెడ్డి పాలెం గ్రామంలో సోమవారం మార్కెట్ యార్డ్ కమిటీ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వాటికి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు బాపట్ల పశువైద్య శాఖ ఏడి శ్రీనివాసరావు చెప్పారు. వేసవికాలంలో పశువులకు వ్యాధుల సోకకుండా తీసుకోవాల్సిన చర్యలను పాడి రైతులకు వివరించారు. అనంతరం పశువుల ఆరోగ్యం కొరకు మినరల్ మిక్సర్ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పశు వైద్యులు అన్సారి, సాహిత్య, కిరణ్, సెక్రటరీ జ్యోతి, సిబ్బంది, స్థానిక రైతులు, మార్కెట్ యార్డ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా సాంఘిక సంక్షేమ వసతి గృహాల ఆధునీకరణ



రాయల్ జర్నలిజం (సింగరాయకొండ) మార్చి 16 :ప్రైవేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా బాల వీరాంజనేయస్వామి అన్నారు. సింగరాయకొండలో ఎస్సీ బాలుర వసతి గృహంలో జరుగుతున్న మరమ్మతులను సోమవారం మంత్రి స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతలో రాజీ పడొద్దన్నారు. మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేసి భవనాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ప్రభుత్వ వసతి గృహాల్లో కూడా అన్ని సౌకర్యాలు కల్పించి ప్రైవేటు సంస్థలకు దీటుగా విద్యార్థులు రాణించే వాతావరణం కల్పించామన్నారు. చరిత్రలోనే ఎన్నడు లేని విధంగా రూ.143 కోట్లతో రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ వసతి గృహాలను ఆధునికరించామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి పేర్కొన్నారు.

# ప్రజా సౌకర్యాలే లక్ష్యం -- గిద్దలూరులో 1.01 కోట్ల సి.సి రోడ్లకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే ముత్తుముల



రాయల్ జర్నలిజం గిద్దలూరు మార్చి 16 :
లిమార్కాపురం జిల్లా గిద్దలూరు పట్టణంలో అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా ?1 కోటి 1 లక్షల వ్యయంతో నూతన సి.సి రోడ్ల నిర్మాణానికిఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి పట్టణ లోని రాచర్ల రోడ్ లోని టీచర్స్ కాలనీ, నల్లబండ బజార్, అర్బన్ కాలనీ, శ్రీరామ్ నగర్ వార్డులలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నూతన జ .జ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు వెల్లడించారు.లఅభివృద్ధి పనులు నాణ్యతతో మరియు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గిద్దలూరు పట్టణాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు.స్థానిక మహిళలు తమ అభిప్రాయాన్ని తెలుపుతూ ఎన్నో సంవత్సరాల నుంచి సరి అయిన రోడ్లు లేక ఎన్నో ఇబ్బందులు పడ్డాము అని నేడు మీరు ఇచ్చిన మాట ప్రకారం కొత్త రోడ్లు మంజూరు చేసినందుకు మీకు ఎప్పుడూ రుణపడి ఉంటాం అని కృతజ్ఞతలు తెలిపారు అనంతరం ఎమ్మెల్యే గారికి శాలువ, పూల మాలతో ఘనంగా సన్మానించారుఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్,పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ లు వార్డు నాయకులు, ఇంచార్జ్ లు, మహిళలు,అధికారులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వివిధ శాఖలకు నిర్దేశించిన లక్ష్యాలు సకాలంలో పెండింగ్ లేకుండా పూర్తి చేయాలి



రాయల్ జర్నలిజం (బాపట్ల),మార్చి 16 : మనం ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడి పని చేస్తే రాష్ట్ర స్థాయి ర్యాంకింగ్ లో టాప్ లో ఉంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టరేట్ లోని న్యూ వి సి హాల్ నందు డి పి ఓ.యల్ ప్రభాకర్ రావు,పి డి డిఆర్డీఏ బి.సింగయ్య తో కలసి అక్షరంద్రా ఐ. వి ఆర్ ఎస్,జె జె యం పనులు,సస, ఓ డి ఎఫ్, ఐ హెచ్ హెచ్ యల్, ప్రజా సానుకూలత, స్వామిత్వా, ఇంటి పన్ను,ఆస్తి పన్ను, బ్యాంక్ లింకేజీ, ఉన్నతి,ప్రధానమంత్రి ఆదర్శగ్రామాలు, పి యం ఈ ఎఫ్, వంటి అం శాల పై డిపిఓ,మున్సిపల్ కమిషనర్లు, డి యల్ డి ఓ లు,డియల్ పి ఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ డి ఈ ఈ లు,ఏ ఈ లు, యం పి డి ఓ లు, ఏ పి యం లు, ఏ పి ఓ లు, తో జిల్లా కలెక్టరేట్ మినీ వి సి హాల్ నుండి జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒక ప్రణాళిక ప్రకారంగా కష్టపడి పని చేస్తే రాష్ట్రస్థాయిలో జిల్లాను టాప్ లో ఉంచడం జరుగుతుందని తెలిపారు. అక్షరాంధ్రకు సంబంధించి పరీక్షలు నిర్వహించడం జరిగిందని వారికి సంబంధించిన మార్కులు అప్లోడ్ చేయాలన్నారు, ప్రజా సానుకూలతల కు సంబంధించి జిల్లా ఐదు స్థానంలో ఉందని కొన్ని సచివాలయ పరిధిలో బాగుందని మరికొన్ని సచివాలయం పరిధిలో బాగాలేదని దీనికి సంబంధించి ఎంపీడీవోలు తనిఖీలు చేయాలన్నారు. ఆస్తి, ఇంటి పన్నుల కు సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలని సంబంధిత అధికారులు ఆదేశించారు. వ్యక్తిగత సామూహిక మరుగుదొడ్లకు సంబంధించి పెండింగ్ లేకుండా పూర్తి చేయాలన్నారు. మూడో విడత సంబంధించి స్వామిత్వ గ్రామసభలు నిర్వహించాలని జిల్లా పంచాయతీ అధికారిని ఆదేశించారు. జలజీవన్ మిషన్ ద్వారా గ్రామాలలో తాగునీటి కోసం ఏర్పాటు చేసే టాప్ కనెక్షన్లను పెండింగ్ లేకుండా పనులు పూర్తి చేయాలన్నారు. ప్రధానమంత్రి ఆదర్శ గ్రామాలకు సంబంధించి ఎక్కువ షెడ్యూల్ కూలాలు ఉన్న గ్రామాలను ఒక్కొక్క మండలం నుండి ఒక్కటి చొప్పున 20 గ్రామాలకు ప్రతిపాదనలను తయారు చేసి పంపించాలని సాంఘిక సంక్షేమ శాఖ డిడిని ఆదేశించారు. బ్యాంక్ లింకేజీ ఉన్నతి శ్రీనిధి సంబంధించి బ్యాంక్ అధికారితో మాట్లాడి పెండింగ్ లేకుండా లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టరేట్ నుండి కలెక్టర్ నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ కు మున్సిపల్ కమిషనర్లు, డి యల్ డి ఓ లు,డియల్ పి ఓ లు, గ్రామీణ నీటి సరఫరా శాఖ డి ఈ ఈ లు,ఏ ఈ లు, యం పి డి ఓ లు, ఏ పి యం లు, ఏ పి ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శంగా నిలిచిన అమర జీవ పొట్టి శ్రీరాములు



రాయల్ జర్నలిజం (ఒంగోలు) మార్చి 16 : తెలుగుజాతికి గుర్తింపు కోసం ప్రత్యేక రాష్ట్రం ఏర్పడేలా కృషిచేసిన పొట్టి శ్రీరాములు త్యాగనిరతి, పోరాట స్ఫూర్తి ఎందరికో ఆదర్శమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి అన్నారు. ఆయన 125వ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఒంగోలు నగరంలోని సి.వి.ఎన్. రీడింగ్ రూమ్ సమీపంలోని విగ్రహానికి కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ కల్పనా కుమారి, ఒంగోలు ఎమ్మెల్యే .దామచర్ల జనార్ధన రావు, మేయర్ గంగాడ సుజాత, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ .నూకసాని బాలాజీ, ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ . షేక్ రియాజ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ ముప్పవరపు సుచిత్ర, డీసీఎంఎస్ చైర్మన్ కాశిరెడ్డి, ఇతర ప్రముఖులతో కలిసి పూలమాలవేసి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలుగుజాతి కోసం తన ప్రాణాన్ని సైతం లెక్కచేయకుండా లక్ష్యసాధనకు పూనుకున్న పొట్టి శ్రీరాములు నేటి తరానికీ స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆ మహనీయుని సేవలను తెలుగు ప్రజలందరూ గుర్తించుకునేలా అమరావతిలో 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు ప్రజల కోసం అసాధారణ నిర్ణయం తీసుకుని దానిని సాధించేలా చిత్తశుద్ధితో ముందుకు సాగిన పొట్టి శ్రీరాములు మన అందరికీ గర్వకారణమన్నారు. భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటుకు పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష, అనంతరం ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటుతో అడుగులు పడ్డాయి అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. సివిఎన్ రీడింగ్ రూము సెంటర్లో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పారు. రియాజ్ మాట్లాడుతూ తెలుగు ప్రజలపై పొట్టి శ్రీరాములుకు ఉన్న ప్రేమకు ఆయన పోరాటమే నిదర్శనం అన్నారు. అనంతరం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కూడా వారు పాల్గొన్నారు. అమరావతిలో కాంస్య విగ్రహ ఆవిష్కరణ, అనంతరం ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, ఇతర మంత్రుల ప్రసంగాలను ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీరు వీక్షించారు. ప్రకాశం భవనంలో జరిగిన కార్యక్రమంలో మాల కార్పొరేషన్ చైర్మన్ .పి. విజయ్ కుమార్, డి.ఆర్.ఓ. బి.చిన ఓబులేసు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆర్యవైశ్య సంఘాల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలు



రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 16: అమరజీవి పొట్టి శ్రీరాములు 125వ జయంతి వేడుకలను బాపట్ల జిల్లా కలెక్టరేట్ న్యూ వీసీ హాల్‌లో సోమవారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మతో పాటు జిల్లా అధికారులు, ఆర్య వైశ్య సంఘాల నాయకులు పాల్గొని పొట్టి శ్రీరాములు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు మహాత్మా గాంధీ ఆశయాలను అనుసరిస్తూ సామాజిక సమానత్వం, దళితుల హక్కులు, సమాజ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేశారని తెలిపారు. భాషా ప్రాతిపదికన ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటులో ఆయన త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిందన్నారు. అమరావతిలో 58 అడుగుల పొట్టి శ్రీరాములు విగ్రహాన్ని "త్యాగానికి ప్రతీక"గా ఆవిష్కరించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఆయన 58 రోజుల ఆమరణ నిరాహార దీక్ష ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని గుర్తుచేశారు. తాను గతంలో నెల్లూరు జిల్లాలో జాయింట్ కలెక్టర్‌గా పనిచేసినప్పుడు పొట్టి శ్రీరాములు సేవలను మరింతగా తెలుసుకోవడానికి ఆయన నివసించిన ఇంటిని సందర్శించినట్టు కలెక్టర్ వివరించారు. బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని, అంటరానితన నిర్మూలన కోసం దళితుల ఆలయ ప్రవేశానికి ఆయన చేసిన కృషి గొప్పదని అన్నారు. ఆయన త్యాగం ఫలితంగానే ఆంధ్ర రాష్ట్రం ఏర్పడిందని, నేటి యువత ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పి. గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ డీడీ శివ నాగేశ్వరరావు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి అబ్బులు, కలెక్టరేట్ ఏఓ మల్లికార్జునరావు, ఆర్య వైశ్య సంఘాల నాయకులు, జిల్లా కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా అమరావతిలో జరిగిన పొట్టి శ్రీరాములు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని లైవ్‌లో వీక్షించారు.

# Meet The Indian App Trending Above ChatGPT!

For the last one year, it is becoming increasingly evident that ChatGPT and AI platforms have been the leading applications on the download list for the Indian population. For a change, an Indian app has crossed the markings of ChatGPT and let us have a look into the same.The official app of Indian Oil Corporation has surged in popularity and overtaken ChatGPT on the Google Play Store rankings, as consumers rush to manage their LPG services amid delivery delays.Across India, concerns have been growing among households after reports of delays in cooking gas cylinder deliveries. As a result, many consumers have started downloading the official Indian Oil mobile application to directly access LPG related services.Due to the sudden spike in downloads, the Indian Oil app quickly climbed the Play Store charts and reached the number one trending position, surpassing several popular apps including ChatGPT.The application allows users to perform several essential services in one place. Customers can apply for a new LPG connection, book cooking gas cylinders, track delivery status in real time, change their distributor if required, and even request technician or mechanic support through the platform.Industry observers say the surge reflects how digital platforms are becoming increasingly important for essential services in India. With millions of households depending on LPG cylinders for daily cooking, easy access to booking and service tracking has become a major convenience for consumers.Officials say the app aims to simplify gas related services and reduce dependency on manual booking systems, making LPG access faster and more transparent for users across the country.




## Using ChatGPT for Health Analysis: Be Careful!




Due to the onset of the AI revolution, it is becoming increasingly common for the common public to start using AI services, even in the health sector. People have been using ChatGPT as a medium to analyse their health data, and this is turning out to be a dangerous trend.A recent study has raised concerns about people using AI chatbots like ChatGPT as a doctor to diagnose health problems. Researchers warn that relying on such tools for medical advice can lead to dangerous mistakes and delayed treatment.The research, conducted by experts from the Oxford Internet Institute and the University of Oxford, involved nearly 1,300 participants who were given different medical scenarios and asked to identify the likely condition and decide whether medical care was needed.Some participants used AI chatbots for help, while others relied on internet searches or personal judgment.The findings showed that people who used AI tools correctly identified a relevant medical condition in fewer than 34.5 percent of cases and chose the appropriate level of care in fewer than 44 percent. Surprisingly, participants who did not use AI often performed better in identifying the problem.Researchers said the issue often arises because users provide incomplete information or struggle to interpret the AI's multiple suggested diagnoses. In some cases, the chatbot even gave conflicting advice for similar symptoms, including one situation where a serious brain condition received opposite recommendations from the system.Medical experts warn that while AI tools can provide general health information, they are not ready to replace doctors. The study concluded that none of the tested language models are currently safe for direct patient care without professional supervision.

## Netanyahu Is Dead? What's Israel's First Response?


It is already known that the global state of affairs have been taking shocking twists and turns in the recent times due to the conflict between Iran in the United States.Reports claiming that Israeli Prime Minister Benjamin Netanyahu had died spread rapidly on social media, creating confusion across several countries. However, the Israeli Prime Minister's Office quickly dismissed these claims and confirmed that Netanyahu is alive and safe.The rumours reportedly began after a viral video circulated online showing Netanyahu during a public appearance.Some users claimed the video looked suspicious and even pointed to what appeared to be an extra finger in the footage, leading to speculation that the clip might be AI generated or manipulated. This triggered conspiracy theories suggesting that the Israeli leader had been assassinated or had died.Responding to the growing misinformation, officials from Netanyahu's office clearly stated that the reports were fake news and confirmed that the prime minister is fine.They emphasized that there had been no incident involving Netanyahu and urged people not to believe unverified information circulating online.

## Election Dates Locked For 5 States!




It is already known that the election commission had announced the schedule for the upcoming assembly elections in five different states across the country. And now let us have a look at the crucial dates associated with the same.The Election Commission of Indi on Sunday announced the schedule for the 2026 Assembly elections in four states and one Union Territory.The elections will take place in West Bengal, Tamil Nadu, Kerala, Assam, and Puducherry, with polling held between April 9 and April 29, while counting of votes will be conducted on May 4, 2026.According to the Election Commission, Kerala, Assam, and Puducherry will go to the polls in a single phase on April 9, 2026. These states will complete their voting process on the same day across all constituencies.In Tamil Nadu, polling for the 234 member Legislative Assembly will be conducted in one phase on April 23, 2026. The state has several crore eligible voters and the election will decide the next government after the current assembly's term ends in May.West Bengal will have the most extended polling schedule among the states. Elections will be conducted in two phases to manage security and logistics. The first phase of polling will take place on April 23, 2026, followed by the second phase on April 29, 2026.The counting of votes for all four states and the Union Territory of Puducherry will take place on May 4, 2026, and results are expected the same day.These elections cover over 800 assembly constituencies and millions of voters across eastern, southern, and northeastern India. The polling schedule was announced as the current assembly terms in these states are set to expire between May and June 2026.

## Drug Tests In Telangana Assembly!



The shocking incident in Telangana revolving around a formal BRS MLA, getting caught in drug bust is the talk of the town now. This incident also involves a Telugu Desam MP, which is having more pressure on this matter.Telangana Congress leader and MLC candidate Balmoor Venkat has urged the state legislature authorities to set up a drug testing center inside the Assembly premises as part of efforts to curb the growing drug menace in the state.Venkat submitted a representation to the Assembly Speaker and the Legislative Council Chairman requesting the establishment of the facility. According to him, the move would help create awareness about the dangers of drugs and also send a strong message to society.He suggested that members of the Assembly and Council should also voluntarily undergo drug tests as part of an awareness initiative. This, he said, would demonstrate the commitment of public representatives in the fight against drug abuse and encourage people to stay away from narcotics.Venkat expressed concern that the drug culture has increased significantly in the state over the past decade. He said the problem has spread beyond cities and is now reaching even remote villages, which makes the situation more alarming.The Congress leader noted that after the people's government came to power, special focus has been placed on preventing drug abuse. As part of these efforts, the government has constituted the Eagle team to identify and crack down on drug networks across the state.He emphasized that public representatives have a responsibility to lead by example in such social issues. Venkat also requested authorities to install awareness display boards in the Assembly premises to educate visitors and legislators about the harmful effects of drugs.

రాయల్ జర్నలిజం

ROYAL JOURNALISM

# Did Pawan Kalyan Ask Vijay To Join NDA? Official Clarity Here!




Over the last couple of weeks, they have been extensive speculations about Andhra Pradesh, deputy chief minister Pawan Kalyan reportedly advising Tamil Nadu superstar Thalapathy Vijay to join the NDA alliance.Finally, Jana Sena Party chief Pawan Kalyan has clarified the speculation surrounding a possible political alliance involving Tamil actor turned politician Vijay and the National Democratic Alliance. Responding to media questions, Pawan Kalyan said there has been no proposal from his side about bringing Vijay or his party into the NDA. He added that he does not know how such reports surfaced and stressed that the speculation circulating on social media and in political circles is not based on any official discussion.Pawan Kalyan also mentioned that he had met Vijay nearly 25 years ago and there has been no recent political dialogue between them regarding alliances.The clarification comes amid growing political buzz in Tamil Nadu after Vijay launched his party Tamilaga Vettri Kazhagam and began positioning himself as a key player in the upcoming state elections. Political observers have speculated about possible alliances as national parties look to expand their footprint in the state.Recent reports suggested that the BJP has been exploring the possibility of bringing Vijay's party into the NDA fold, even discussing potential seat sharing arrangements and political roles. However, leaders from both sides have repeatedly dismissed claims of formal negotiations.Sources close to Vijay's party have also reiterated that TVK currently intends to maintain an independent political path and has not committed to any electoral alliance ahead of the upcoming Tamil Nadu elections.Pawan Kalyan's clarification has now added another dimension to the ongoing political speculation in South Indian politics.

## MP Putta Mahesh Yadav Finally Responds on Drugs Case

The Moinabad drug case has created a huge discussion in political circles of the Telugu states. Eluru TDP MP Putta Mahesh Yadav has finally reacted to the controversy and shared his side of the story. His response came after his name was linked to the incident that happened in Moinabad, Ranga Reddy district.Speaking about the issue, Putta Mahesh Yadav strongly denied the allegations against him. He said that he does not have any bad habits and that he had gone there only to meet a friend. He clarified his stand and said, "I do not have any bad habits. I only went there to meet my friend."The MP also asked people not to believe in rumours and false campaigns being spread against him. According to him, some people had been asking to meet him for several days and he finally went there to meet them. He also said that he has done nothing wrong and that the truth will come out soon.Putta Mahesh Yadav further said, "I have not done anything wrong. Please do not believe the false propaganda." He expressed confidence that the people of Eluru know him very well and understand the kind of person he is. He also assured that he would never betray the trust that the people of Eluru have placed in him.He added that he will soon come before the public with complete details about the incident. He also called on party workers and supporters not to worry about the issue. According to him, truth will eventually win and everything will become clear.The controversy began after the Eagle team conducted a raid at the farmhouse of former MLA Pilot Rohith Reddy in Moinabad, Ranga Reddy district. During the raid, around 10 people, including MP Putta Mahesh Yadav, were taken into custody for allegedly attending a drug party.

# Will AI Take Away Human Jobs? What Elon Musk Said?



It is already known that there is a lot of panic across the globe regarding the reduction of human workforce, due to the evolution of the AI prospect.Billionaire entrepreneur Elon Musk has predicted that rapid advances in artificial intelligence could eventually make traditional jobs optional and lead to what he calls a universal high income society.Speaking about the future of automation and robotics, Musk said that AI systems and humanoid robots may become so productive that most human labor will no longer be required.In such a scenario, people would still be able to work if they want to, but employment would become a choice rather than a necessity.According to Musk, the massive productivity created by AI could generate enough wealth for everyone to receive a high level of income, ensuring that basic needs such as food, housing, and services are easily accessible.This concept goes beyond the commonly discussed universal basic income and instead envisions a universal high income supported by AI driven economic abundance.Musk has suggested that this transformation could happen within the next 10 to 20 years as AI and robotics continue to improve rapidly. In that future, people might choose to work only for interest or passion, similar to hobbies such as sports, art, or gardening.However, experts note that such a transition could also bring major disruptions to the job market before reaching that stage. The growing debate around AI driven automation has revived discussions about income support systems and how societies should manage large scale technological change.

# Drug Party Busy: Ex MLA Jailed, MP Says He Didn't Do Anything Wrong!




The recent drug bus that happened at the farmhouse belonging to former BRS MLA Pilot Rohit Reddy has become a major sensation now. Reacting on this matter, TDP MP Putta Mahesh, who tested positive for the drug test said he didn't do anything wrong.In a key development in the Moinabad farmhouse drugs case, a court has remanded pilot Rohit Reddy along with two others to judicial custody for 14 days.The accused were produced before a magistrate after their arrest by the police. After examining the preliminary evidence presented by the investigators, the magistrate ordered a 14 day judicial remand for the three accused in connection with the case.Following the court's order, police officials are making arrangements to shift the three accused to Chanchalguda Central Jail. Authorities said they will be transferred to the jail shortly.The arrests were made after police conducted a raid at a farmhouse in Moinabad based on information about a suspected drugs party. During the operation, officials detained several individuals and reportedly seized narcotic substances from the location.Police have registered a case and are continuing their investigation. Officials are also examining whether more people were involved in organizing or attending the party. As part of the probe, investigators are reviewing call data records, mobile phone details and the list of people who visited the farmhouse.

# Tamil Nadu Election Opinion Poll: What's Reality Of Vijay's Party?



Tamil superstar Thalapathy Vijay is contesting in his first election campaign in Tamil Nadu, and now we have an interesting opinion poll regarding the same.A new opinion survey by Matrize has projected a close contest in Tamil Nadu ahead of the upcoming Assembly elections. According to the poll, the alliance led by Dravida Munnetra Kazhagam is expected to win between 104 and 114 seats.The alliance led by All India Anna Dravida Munnetra Kazhagam is projected to secure a slightly higher tally, with an estimated 114 to 127 seats.Meanwhile, Tamilaga Vettri Kazhagam, the political party launched by actor Vijay, is predicted to win around 6 to 12 seats in the state. Other parties and independents together may secure between 1 and 6 seats.The survey suggests that the contest in Tamil Nadu could be closely fought, with both the DMK and AIADMK alliances expected to remain the dominant political forces in the state. However, the entry of Vijay's party is likely to influence the electoral dynamics in several constituencies.Political observers note that while opinion polls offer an early indication of public sentiment, the final outcome will depend on campaign strategies, alliances, and voter turnout closer to the election.But it appears that Thalapathy Vijay and his fans could be bracing for a reality check as the TVK party is not projected to do too well in the election either.







# అదే మా తదుపరి లక్ష్యం: శుభ్‌మన్ గిల్




ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2027 గెలవడమే తమ తదుపరి లక్ష్యమని టీమిండియా వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్ అన్నాడు. 2023 వన్డే ప్రపంచకప్‌లో వరుసగా 10 మ్యాచ్‌లు గెలిచినప్పటికీ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడి తృటిలో కప్‌ను చేజార్చుకుంది.న్యూఢిల్లీ వేదికగా ఆదివారం జరిగిన బీసీసీఐ నమన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ప్లేయర్ ఆఫ్ ది ఇయర్ అవార్డు అందుకున్న శుభ్‌మన్ గిల్.. తమ తదుపరి లక్ష్యం గురించి వెల్లడించాడు.'వన్డే ప్రపంచకప్ గెలవడం మా తదుపరి లక్ష్యం. గత ఫైనల్లోనే మేం తృటిలో టైటిల్ కోల్పోయాం. సౌతాఫ్రికా వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్ 2027 మాకు మరో అవకాశం. ఏ ఫార్మాట్‌లోనైనా దేశం కోసం ప్రపంచకప్‌ను గెలవడం మా ప్రధాన లక్ష్యం. ఈ ఆలోచన ఎప్పుడూ నా మనసులో తిరుగుతూనే ఉంటుంది.'అని శుభ్‌మన్ గిల్ పేర్కొన్నాడు.మరోవైపు భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌ను 2023 వన్డే ప్రపంచకప్ ఫైనల్ మళ్లీ ఆడాలని ఉందా? అని ప్రశ్నించగా.. ఖచ్చితంగా అని బదులిచ్చాడు. 'అహ్మదాబాద్‌లో జరిగిన 2023 ప్రపంచకప్ ఫైనల్ మ్యాచ్‌ను మళ్లీ ఆడి విజయం సాధించాలనే నేను కోరుకుంటాను.'అని సూర్య తెలిపాడు.ఐసీసీ టీ20 ప్రపంచకప్ 2024 విజయం మెగా టోర్నీల్లో భారత జట్లకు స్ఫూర్తినిచ్చిందని సూర్యకుమార్ యాదవ్ గుర్తు చేసుకున్నాడు. 'మనకు ఒక చిన్న నిప్పురవ్వ లేదా ఒక అడుగు మాత్రమే అవసరమైంది. దాన్ని 2024లో అధిగమించాం. ఆ తర్వాత 2025 ఛాంపియన్స్ ట్రోఫీ, 2025లో మహిళల వన్డే ప్రపంచకప్, ఆపై 2026 ఈవెంట్‌లతో వరుస విజయాలు వచ్చాయి. ఇప్పుడు వెనక్కి చూసే ఆలోచన లేదు. ఈ అద్భుతమైన ప్రయాణం మొదలైంది కాబట్టి, సాధ్యమైనన్ని ఎక్కువ టైటిల్స్‌ను గెలవడానికి ప్రయత్నిస్తాం'అని సూర్య విశ్వాసం వ్యక్తం చేశాడు.తదుపరి టీ20 ప్రపంచకప్‌తో పాటు లాస్ ఏంజిల్స్ 2028 ఒలింపిక్స్‌లో స్వర్ణ పతకం గెలవడమే తమ తదుపరి లక్ష్యమని పేర్కొన్నాడు. వరుసగా రెండు టీ20 ప్రపంచకప్‌లను గెలిచినప్పుడు మూడో సారి ఎందుకు గెలవలేం అని ప్రశ్నించాడు. ఖచ్చితంగా ఒలింపిక్ బంగారు పతకాన్ని సాధిస్తామని చెప్పాడు.

# సిగ్గుండాలి.. ఆ మాట చెప్పాలంటే!



బంగ్లాదేశ్ పర్యటనలో పాకిస్థాన్ జట్టుకు చుక్కెదురైంది. 11 ఏళ్ల తర్వాత బంగ్లాదేశ్ చేతిలో వన్డే సిరీస్‌ను కోల్పోయి పాకిస్థాన్ పరాభవాన్ని మూటగట్టుకుంది. మూడు వన్డేల సిరీస్‌ను బంగ్లాదేశ్ 2-1తో కైవస చేసుకుంది. నిర్ణయాత్మక మూడో వన్డేలో 11 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత పాకిస్థాన్ కెప్టెన్ షాహీన్ అఫ్రిది చేసిన కామెంట్స్ ఇప్పుడు క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. సిరీస్ ఓడిపోయినప్పటికీ తన జట్టు ప్రదర్శనపై తనకు గర్వంగా ఉందని ఆయన పేర్కొనడం ఆశ్చర్యం కలిగిస్తోంది.మ్యాచ్ ముగిసిన అనంతరం షాహీన్ అఫ్రిది మాట్లాడుతూ.. "ఆరంభంలోనే వికెట్లు కోల్పోవడం వల్ల మ్యాచ్‌లో వెనుకబడ్డాం. అయితే నా జట్టుపై నాకు గర్వంగా ఉంది. చివరి బంతి వరకు పోరాడారు. యువ ఆటగాళ్ల నుంచి మాకు కావాల్సింది ఇదే. చాలా మంది యువ ఆటగాళ్లు మొదటిసారి ఇక్కడ వన్డేలు ఆడుతున్నారు.వారు ఆడిన తీరు చూస్తుంటే నాకు గర్వంగా ఉంది. వారికి మేము పూర్తి మద్దతు ఇస్తాం" అని షాహీన్ అఫ్రిది చెప్పుకొచ్చాడు.పాకిస్థాన్ టీ20 వరల్డ్ కప్ పరాజయం తర్వాత ఎదుర్కొన్న మరో పెద్ద ఓటమి ఇది. సాధారణంగా ఇలాంటి సిరీస్ ఓటముల తర్వాత కెప్టెన్ల నుంచి కఠినమైన కామెంట్స్ వస్తుంటాయి. కానీ షాహీన్ అఫ్రిది మాత్రం సానుకూల దృక్పథంతో మాట్లాడటం అభిమానులకు వింతగా అనిపిస్తోంది. ఓడిపోయినా గర్వంగా ఉందని మాట్లాడటంపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలా మాట్లాడడానికి సిగ్గుండాలి.. అంటూ నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.బంగ్లాదేశ్ మొదట బ్యాటింగ్ చేసి 50 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 290 పరుగులు భారీ స్కోరు సాధించింది. అనంతరం 291 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన పాకిస్థాన్, ఆరంభంలో బాగానే ఆడినా చివరికి ఒత్తిడికి లోనైంది. 50 ఓవర్లు ముగిసేసరికి 279 పరుగులకే ఆలౌట్ అయ్యి 11 పరుగుల స్వల్ప తేడాతో ఓటమిని చవిచూసింది. ఈ ఓటమితో పాక్ క్రికెట్ వర్గాల్లో ఆగ్రహావేశాలు మిన్నంటాయి.

# వాళ్లిద్దరిలా సాయిపల్లవిని భన్సాలీ రెడీ చేయబోతున్నాడా?





బాలీవుడ్ దిగ్గజ దర్శకుడు సంజయ్ లీలా భన్సాలీ సినిమాల్లో హీరోయిన్ పాత్రలకు ఉండే వెయిటేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. ఆయన కెమెరా కంటి నుండి వచ్చే ప్రతి పాత్ర ఒక దృశ్య కావ్యంలా ఉంటుంది. తాజాగా భన్సాలీ డ్రీమ్ ప్రాజెక్ట్ అయిన -మధుబాల- బయోపిక్ కోసం సౌత్ ఇండియన్ సెన్సేషన్ సాయి పల్లవిని ఎంపిక చేసే యోచనలో ఆయన ఉన్నట్లు తెలుస్తోంది. ఇదే నిజమైతే, దీపికా పదుకొణే, అలియా భట్‌ల మాదిరిగానే సాయి పల్లవి కెరీర్ కూడా అంతర్జాతీయ స్థాయికి చేరుకోవడం ఖాయమని సినీ వర్గాలు విశ్లేషిస్తున్నాయి.గతంలో భన్సాలీ తెరకెక్కించిన -పద్మావత్- సినిమాతో దీపికా పదుకొణేకు, -గంగూబాయి కతియావాడీ-తో అలియా భట్‌కు జాతీయ స్థాయిలో అపారమైన కీర్తి ప్రతిష్టలు దక్కాయి. వారిద్దరినీ ఎలాగైతే ఐకానిక్ పాత్రల్లో భన్సాలీ తీర్చిదిద్దారో? తాజాగా సాయి పల్లవిని కూడా అదే స్థాయిలో ప్రజెంట్ చేయాలని ఆయన భావిస్తున్నారు. మధుబాల వంటి లెజెండరీ నటి పాత్రను పోషించడం అంటే కేవలం అందం మాత్రమే ఉంటే సరిపోదు. ఆ పాత్రలోని లోతును పలకించే అద్భుతమైన నటన కూడా అంతే అవసరం. అందుకే భన్సాలీ దృష్టి సాయి పల్లవిపై పడింది.నిజానికి ఈ ప్రతిష్టాత్మక బయోపిక్ కోసం ముందుగా కియారా అద్వానీ, అనీత్ పడ్డా వంటి బాలీవుడ్ భామల పేర్లను పరిశీలించారు. వారు గ్లామర్ పరంగా మెప్పించినప్పటికీ, మధుబాలలోని ఆ సహజమైన కళాత్మకతను, ఆ ఇంటెన్సిటీని పండించడంలో సాయి పల్లవి అయితేనే పర్ఫెక్ట్‌గా సెట్ అవుతుందని భన్సాలీ బృందం గట్టిగా నమ్ముతోందిట. సాయి పల్లవికి ఉన్న నేచురల్ స్టార్ అనే ఇమేజ్ , అమ్మడిలో క్లాసిక్ లుక్ పాత్రకు పెద్ద అసెట్ కానున్నాయని భావిస్తున్నారు.ఇక భన్సాలీ చిత్రాల్లో ఉండే భారీ సెట్టింగులు, కళాత్మకమైన మేకోవర్ గురించి చెప్పాల్సిన పనిలేదు. అమ్మడు ఒకే చేస్తే గనుక కొత్త అనుభూతిని ఇస్తాయి. ఇప్పటి వరకు పక్కింటి అమ్మాయిలా, సహజమైన పాత్రల్లో మెప్పించిన సాయి పల్లవిని ఒక వింటేజ్ లుక్‌లో, మధుబాల అవతారంలో చూడటం అభిమానులకు కనువిందుగా ఉంటుంది. కేవలం నటన మాత్రమే కాకుండా, క్లాసికల్ డ్యాన్స్‌లో సాయి పల్లవికి ఉన్న ప్రావీణ్యం కూడా ఈ బయోపిక్‌లోని సాంగ్స్ , పెర్ఫార్మెన్స్‌కు అదనపు బలంగా చెప్పొచ్చు.ఇప్పటికే -రామాయణం- చిత్రంలో సీతమ్మగా అలరించబోతున్న సాయి పల్లవి కి మధుబాల బయోపిక్ ఒకే అయితే గనుక బాలీవుడ్‌లో తిరుగులేని స్థానాన్ని సంపాదించుకునే ఛాన్స్ ఉంది. దీపికా పదుకొణే, అలియా భట్‌ల కెరీర్‌ను మలుపు తిప్పిన భన్సాలీ ? సాయి పల్లవిని కూడా గ్లోబల్ ఐకాన్‌గా మార్చే బాధ్యతను తీసుకున్నట్లు కనిపిస్తోంది. ఈ క్రేజీ కాంబినేషన్ పట్టాలెక్కితే భారతీయ సినిమా చరిత్రలో మరో అద్భుతమైన బయోపిక్ ప్రేక్షకుల ముందుకు రావడం ఖాయం.

# బన్నీ, డార్లింగ్.. టాప్ స్టార్ ఎవరు?





టాలీవుడ్ లో టాప్ స్టార్ ఎవరు? అనే చర్చ ఎప్పటికప్పుడు కొనసాగుతూనే ఉంటుంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్థాయిలో సినిమాలు చేస్తున్న హీరోల విషయంలో ఆ చర్చ మరింత వేడెక్కుతుంది. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కువగా వినిపిస్తున్న పేర్లు ఇద్దరివే.. ఒకటి అల్లు అర్జున్.. మరొకటి ప్రభాస్.. ఆ ఇద్దరూ భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉండటంతో, ఎవరు టాప్ హీరో అన్న ప్రశ్న మరోసారి ఇండస్ట్రీలో చర్చకు దారి తీసింది.ప్రస్తుతం అల్లు అర్జున్ వరుస పాన్ ఇండియా సినిమాలతో తన మార్కెట్ ను విస్తరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన ప్రస్తుతం ప్రముఖ తమిళ దర్శకుడు అట్లీ దర్శకత్వంలో భారీ సైన్స్ ఫిక్షన్ చిత్రంలో నటిస్తున్నారు. ఆ ప్రాజెక్ట్ పై ఇప్పటికే ఇండస్ట్రీలో భారీ అంచనాలు నెలకొన్నాయి. విభిన్న కాన్సెప్ట్ తో తెరకెక్కుతున్న ఆ సినిమా 2026లో విడుదలయ్యే అవకాశముందని సమాచారం. ఆ చిత్రంతో అల్లు అర్జున్ మరోసారి పాన్ ఇండియా స్థాయిలో తన రేంజ్ ఏంటో చూపించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది.ఇదే కాకుండా, ఆ సినిమా తర్వాత అల్లు అర్జున్ ప్రముఖ దర్శకుడు లోకేష్ కనగరాజ్ తో ఒక భారీ యాక్షన్ చిత్రానికి సిద్ధమవుతున్నారు. లోకేష్ సినిమాలకు ఉన్న ప్రత్యేకమైన స్టైల్ దృష్ట్యా ఆ ప్రాజెక్ట్ పై కూడా భారీ ఆసక్తి నెలకొంది. ఆ చిత్రం 2027లో విడుదలయ్యే అవకాశముందని టాక్. ఆ రెండు సినిమాలకే కాకుండా, అల్లు అర్జున్ లైనప్ లో మరికొన్ని ఆసక్తికర ప్రాజెక్టులు కూడా ఉన్నట్లు సమాచారం.ఇప్పటికే మలయాళ దర్శకుడు బాసిల్ జోసెఫ్ తో ఒక సినిమా చేయనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. అలాగే యాక్షన్ సినిమాలకు పేరుగాంచిన దర్శకుడు ప్రశాంత్ నీల్ తో మరో భారీ ప్రాజెక్ట్ చేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఆ సినిమాలపై త్వరలో అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశం ఉందని ఇండస్ట్రీలో టాక్ వినిపిస్తోంది. మరోవైపు ప్రభాస్ కూడా వరుస పాన్ ఇండియా సినిమాలతో ఫుల్ బిజీగా ఉన్నారు.ప్రస్తుతం ఆయన చేతిలో అనేక భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. అందులో హను రాఘవపూడి దర్శకత్వం వహిస్తున్న ఫౌజీ మూవీ 2026లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. అదే సమయంలో ప్రముఖ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో స్పిరిట్ అనే భారీ ప్రాజెక్ట్ లో కూడా ప్రభాస్ నటిస్తున్నారు. ఆ సినిమా వచ్చే ఏడాది విడుదలయ్యే అవకాశం ఉంది.ఇవే కాకుండా ప్రభాస్ లైనప్ లో మరిన్ని భారీ ప్రాజెక్టులు ఉన్నాయి. దర్శకుడు నాగ్ అశ్విన్ రూపొందించిన కల్కి 2898 ఏడీ సినిమాకు సీక్వెల్ కూడా ప్రభాస్ చేయనున్నారు. అలాగే సలార్ చిత్రానికి సీక్వెల్ ను కూడా దర్శకుడు ప్రశాంత్ నీల్ తెరకెక్కించనున్న విషయం తెలిసిందే. ఆ రెండు సినిమాలు కూడా భారీ బడ్జెట్ తో రూపొందనున్నాయి. ఇలా చూస్తే ప్రభాస్ చేతిలో ప్రస్తుతం అధికారికంగా నాలుగు భారీ ప్రాజెక్టులు ఉన్నట్లు తెలుస్తోంది.అల్లు అర్జున్ వద్ద అధికారికంగా రెండు సినిమాలు ఉండగా, మరో రెండు ప్రాజెక్టులు చర్చల దశలో ఉన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో ఎవరు టాప్ హీరో అనే ప్రశ్నకు స్పష్టమైన సమాధానం చెప్పడం కష్టమే! ఇద్దరు హీరోలకు పాన్ ఇండియాలో స్ట్రాంగ్ ఫ్యాన్ బేస్ ఉంది. వరుసగా భారీ సినిమాలు చేస్తూ తమ తమ మార్కెట్ ను విస్తరించుకుంటున్నారు. ఒకరితో ఒకరు పోటీ పడుతున్నట్లు కనిపించినప్పటికీ, ఇద్దరికీ వారి ప్రత్యేక స్థానం టాలీవుడ్ లో కొనసాగుతూనే ఉందని చెప్పాలి.

# పూరికి సాధ్యం కానిది యువ దర్శకుడికి ఎలా అంటే?



పీపుల్స్ స్టార్ ఆర్. నారాయణమూర్తి తన విలక్షణమైన శైలితో సిద్ధాంతాలతో తెలుగు చలనచిత్ర పరిశ్రమలో ఒక ప్రత్యేకమైన ముద్ర వేశారు. కేవలం తనకు నచ్చిన, తన భావజాలానికి దగ్గరగా ఉన్న పాత్రలను మాత్రమే చేస్తూ నిబద్ధత కలిగిన నటుడిగా పేరు తెచ్చుకున్నారు. తాజాగా ఓ క్రేజీ ప్రాజెక్టుకు ఓకే చెప్పడం టాలీవుడ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. దర్శకుడు హర్ష కోనుగంటి తెరకెక్కిస్తున్న -హుషారు 2- చిత్రంలో మూర్తి గారు ఒక కీలక పాత్రలో కనిపించబోతున్నారని వార్తలొస్తున్నాయి. వాస్తవానికి ఆర్. నారాయణమూర్తిని కమర్షియల్ సినిమాల్లో నటింపజేయాలని చాలామంది దర్శకులు ప్రయత్నించారు.అందులో ముఖ్యంగా ప్రస్తావించాల్సింది -టెంపర్- గురించే. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రిలీజ్ అయిన ఈ చిత్రంలో పోసాని కృష్ణమురళి పోషించిన నారాయణమూర్తి అనే నిజాయితీ గల కానిస్టేబుల్ పాత్రను తొలుత ఆర్. నారాయణమూర్తి నే అనుకున్నారు. ఆ పాత్రకు ఆయన మాత్రమే న్యాయం చేయగలరని పూరి చాలా బలంగా నమ్మారు. ఆ కారణంగానే ఆ పాత్రకు ఆయన పేరును పెట్టడమే పెట్టారు. అయితే ఆ అవకాశాన్ని మూర్తి గారు చాలా సున్నితంగా తిరస్కరించారు. కమర్షియల్ హంగులున్న పాత్రల కంటే, తన సిద్ధాంతాలకు కట్టుబడి ఉండే పాత్రలకే ఆయన ప్రాధాన్యత ఇస్తారని ఆ ఘటనతో మరోసారి రుజువైంది.తాజాగా -హుషారు 2- సినిమాలో నటించడానికి మూర్తిగారు అంగీకరించడం వెనుక ఒక బలమైన కారణం కనిపిస్తోంది. ఇందులో ఆయన పోషిస్తున్నది నక్సలైట్ పాత్ర. దశాబ్దాలుగా వెండితెరపై విప్లవ వీరుడిగా, ప్రజా పక్షపాతిగా పోరాడే పాత్రల్లోనే మెప్పించారు. నక్సలిజం నేపథ్యం, సామాజిక సమస్యలపై పోరాటం అనేవి ఆయన రక్తంలోనే ఉన్నాయి. హర్ష కోనుగంటి ఈ సినిమాలో నక్సలైట్ పాత్రను ఎంతో హుందాగా, ఆయన భావజాలానికి అద్దం పట్టేలా తీర్చిదిద్దడంతో మూర్తి గారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తోంది. -హుషారు- వంటి యూత్ ఫుల్ ఎంటర్‌టైనర్‌తో సక్సెస్ అందుకున్న హర్ష కోనుగంటి సీక్వెల్‌లో ఇలాంటి ఒక సీరియస్, పవర్‌ఫుల్ పాత్రను ప్రవేశపెట్టడం సినిమాపై అంచనాలను పెంచేస్తుంది.యువతరం ఆలోచనలకు పీపుల్స్ స్టార్ పవర్‌ఫుల్ సిద్ధాంతాలకు మధ్య జరిగే చర్చ లేదా సంఘర్షణ ఈ సినిమాలో హైలైట్‌గా నిలవబోతోందని సమాచారం. తన ఇమేజ్‌కు భంగం కలగకుండా, తన గొంతుకను వినిపించే అవకాశం ఉండటంతోనే మూర్తి గారు ఇన్నేళ్ల తర్వాత మరో దర్శకుడి సినిమాలో నటించడానికి మొగ్గు చూపారని తెలుస్తోంది. మొత్తానికి కానిస్టేబుల్ పాత్రను కాదన్న మూర్తి గారు నక్సలైట్ పాత్రతో మళ్ళీ కెమెరా ముందుకు రావడం విశేషం. పీపుల్స్ స్టార్‌ను మళ్ళీ వెండితెరపై ఆ గంభీరమైన పాత్రలో చూడాలని ఆయన అభిమానులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. -హుషారు 2- చిత్రానికి ఈ పాత్ర ఒక పెద్ద అసెట్ కానుంది. కమర్షియల్ సినిమా చట్రంలో ఉంటూనే, ఒక సామాజిక సందేశాన్ని బలంగా వినిపించేందుకు ఆర్. నారాయణమూర్తి సిద్ధమవుతున్నట్లు చెప్పొచ్చు.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM